నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | ఆదివారం 8-3-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి:26 | సంచిక: 191 | పేజీలు: 4 | వెల: రూ.1/-

రాష్ట్రంలో కరోనా లేదు.. వస్తే యుద్ధం చేస్తాం : సీఎం కేసీఆర్

హైదరాబాద్ , మార్చి 7: తెలంగాణ రాష్ట్రంలో కరోనా వైరస్ లేదు అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చకు సీఎం కేసీఆర్ సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. కరోనాపై అసత్యాలు, దుష్ప్రచారాలు చేయడం సరికాదన్నారు. కరోనా రావొద్దు అని దేవుణ్ణి ప్రార్థిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రానికి కరోనా వైరస్ రాదు.. రానివ్వం కూడా అని సీఎం తేల్చిచెప్పారు. ఈ వైరస్ ఇక్కడ పుట్టినది కాదు. ఒక వేళ వచ్చినా.. రూ. వెయ్యి కోట్లు ఖర్చు పెట్టి అయినా కరోనాను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. 130 కోట్ల మంది ఉన్న దేశంలో 31 మందికే కరోనా వచ్చింది. ఈ 31 మంది కూడా దుబాయ్, ఇటలీ పోయి వచ్చినా వారే అని సీఎం తెలిపారు. మన రాష్ట్రంలో కరోనా లేనప్పుడు మాస్కులు ఎందుకు? అని కేసీఆర్ ప్రశ్నించారు. 22 డిగ్రీల ఉష్ణోగ్రత దాటితే కరోనా వైరస్ బతకదు అని సీఎం చెప్పారు. మన దగ్గర 30 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంది.. అలాంటప్పుడు ఆ వైరస్ ఎలా బతుకుతుందని సీఎం ప్రశ్నించారు. మాస్క్ కట్టుకోకుండానే కరోనాపై యుద్ధం చేస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు.

ఆర్థిక మాంద్యం ఉన్నా అభివృద్ధి ఆగలేదు

గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో ఆరూరి

హైదరాబాద్,మార్చి7(ఆర్ఎన్ఎ): ఆర్థిక మాంద్యం ఉన్నా, కేంద్రం నుంచి ఆర్థికసాయం అంతంత మాత్రంగానే ఉన్నా ఏ ఒక్క సంక్షేమ పథకానికి ప్రభుత్వం కోత విధించడం గానీ నిలిపివేయడంగానీ చేయలేదని ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా శాసనసభలో ఆరూరి రమేష్ మాట్లాడుతూ... గ్రామాల్లోని ప్రజల సంతోషం గవర్నర్ ప్రసంగంలో ప్రతిబింబించిందన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ వాసులకు న్యాయం జరగలేదన్నారు. ఆసరా పింఛన్ లక్షల మంది అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. గతంలో నెలకు రూ.200గా ఉన్న పెన్షన్‌ను టీఆర్ఎస్ హయాంలో రూ.2 వేలకు పెంచామన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లల కళ్లలో ఆనందం చూస్తున్నాం. పేద పిల్లలకు నాణ్యమైన చదువు, సంపూర్ణ భోజనాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. గురుకుల, సంక్షేమ పాఠశాలల్లో వసతులు కల్పించినట్లు తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌లతో నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. టీఆర్ఎస్ హయాంలోనే రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నాం. వ్యవసాయం దండగ అన్నమాట నుంచి వ్యవసాయం పండగ దిశకు టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకెళ్తోందన్నారు. రైతు బీమాతో పేద రైతులను ఆదుకుంటున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథతో ఇంటింటికి మంచినీరు అందుతోందన్నారు. పెట్టుబడుల ఆకర్షణలో టీఎస్ ఐపాస్ విజయవంతమైందన్నారు. అభివృద్ధి విషయంలో సీఎం కేసీఆర్ మంత్రులతో సమానంగా ఎమ్మెల్యేలకు నిధులు ఇస్తున్నారని పేర్కొన్నారు.

అగ్రస్థానంలో ఉన్నామన్న వివేకానంద

సీఎం కేసీఆర్ ముందుచూపుతో తీసుకుంటున్న అద్భుత నిర్ణయాలతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో కొనసాగుతుందని ఎమ్మెల్యే వివేకానంద తెలిపారు. గవర్నర్ ప్రసంగ తీర్మానంపై ప్రసంగించిన ఆయన టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రైతుబంధుపై ఐక్యరాజ్య సమితి ప్రశంసలు కురిపించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ పథకాన్ని దేశంలోని 11 రాష్ట్రాలు అధ్యయనం చేసినట్లు వెల్లడించారు. ప్రపంచ ఐటీ దిగ్గజ సంస్థలు హైదరాబాద్ కు తరలి వస్తున్నాయన్నారు. మంత్రి కేటీఆర్‌పై కేంద్రమంత్రి పియూష్ గోయెల్ ప్రశంసలను వివేకానంద గుర్తు చేశారు. రాష్ట్రంలోని క్షేత్రస్థాయి పరిస్థితులకు అద్దంపట్టిన గవర్నర్ ప్రసంగ తీర్మానానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు

ప్రపంచం మొత్తం నమస్తే పెడుతోంది

కరోనా దుష్ప్రచారాలు నమ్మొద్దు
డాక్టర్ల సలహాలను పాటించాలి : మోదీ

న్యూఢిల్లీ,మార్చి7(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్(కోవిడ్ 19)పై వస్తున్న వదంతులను నమ్మొద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోరారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం ఆయన జన ఔషధీ కేంద్రాల యజమానులు, ప్రధానమంత్రి జన ఔషధి పరియోజన(పీఎంబీజేపీ) లబ్దిదారులతో సంభాషించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ..కరోనా వైరస్‌పై వస్తున్న పుకార్లను నమ్మొద్దని, డాక్టర్ల సలహాలు పాటించాలని ప్రజలను కోరారు. షేక్ హ్యాండ్ బదులు నమస్తే పెట్టాలని సూచించారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం నమస్తే పెట్టడం అలవాటు చేసుకుంటోందని అన్నారు. లబ్దిదారులతో మాట్లాడే క్రమంలో ప్రధాని మోదీ భాగోద్వేగానికి లోనయ్యారు. పక్షవాతానికి లోనై.. జన ఔషధి పథకం ద్వారా లబ్ది పొందిన దీపా షా అనే ఓ మహిళ మాట్లాడిన మాటలు విని మోదీ ఒక్కసారిగా ఎమోషనల్ అయ్యారు. సరిగా మాట్లాడలేకపోయిన తాను.. తన రోగాన్ని సరిచేసుకునేందుకు ఎంతో ఖర్చయ్యే పరిస్థితి ఎదుర్కొన్నాననీ, ఐతే... జన ఔషధి కేంద్రాల ద్వారా తక్కువ రేటుకే మందులు కొనుక్కొని సమస్య నుంచీ బయటపడినట్లు మోదీకి వివరించారు.

2011లో నాకు పక్షవాతం వచ్చింది. దీంతో సరిగా మాట్లాడలేకపోయాను. వైద్యం ఖర్చులు భారీగా అయ్యేవి. అయితే జన ఔషధి పథకం ద్వారా నాకు పెద్ద ఉపశమనం లభించింది. జన ఔషధ కేంద్రాల ద్వారా తక్కువ రేటుకే మందులు కొనుక్కోగలుగుతున్నాను. రూ. 5000 విలువల చేసే మందులు.. రూ.1500 లకే లభిస్తున్నాయి. వైద్యం ఖర్చులు తగ్గడంతో కడుపు నిండా తినగలుగుతున్నాను. ఈ పథకంగా తెచ్చిన మోదీకి కృతజ్ఞతలు. నేను దేవుని ప్రత్యేక్షంగా చూడలేదు. మీలో నాకు దేవుడు కనిపిస్తున్నాడు' అంటూ దీపా కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇది చూసిన మోదీ భాగోద్వేగానికి లోనయ్యారు. కొన్ని క్షణాల పాటు తలను కిందకు దించి దుఃఖాన్ని దిగమింగుకొని ఆమె మాటలు శ్రద్ధగా విన్నారు.

చట్టప్రకారమే రేవంత్‌పై చర్యలు: తలసాని

హైదరాబాద్,మార్చి7(ఆర్ఎన్ఎ): రేవంత్ భూవివాదంపై చట్టప్రకారమే చర్యలు తీసుకన్నామని, వ్యక్తిగతంగా ఏమీ లేదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి డ్రోన్ కేసుపై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ కేటీఆర్ ఫామ్ హౌస్ నిర్మాణం చేయలేదని, ఎవరో కట్టుకున్న దానిని లీజుకు తీసుకుని ఉంటున్నారని వివరించారు. 111 జీవో తీసివేయాలని డిమాండ్ ఉందని తెలిపారు. అయితే 111జీవోను పెంచి పోషించింది టీడీపీ- కాంగ్రెస్సే అని ఆయన విమర్శించారు. ఇక జీహెచ్ఎంసీ ఎన్నికలపై మాట్లాడుతూ జీహెచ్ఎంసీలో జనాభాను బట్టి వార్డుల పెరిగే అవకాశం ఉందని ఈ సందర్భంగా మంత్రి తలసాని పేర్కొన్నారూాలన్నారు. వివరాల కోసం 82476 56356, 824 77 62909 నంబర్లను సంప్రదిం చాలన్నారు.

సీఏఏపై చాలా అనుమానాలు ఉన్నాయి

దేశంలో అతిపెద్ద చర్చ జరుగుతోంది
అనేక రాష్ట్రాలు వ్యతిరేకిస్తూ తీర్మానం చేశాయి
మనం కూడా చర్చ చేసి కేంద్రానికి పంపుదాం
జీఎస్టీ బకాయిలు విడుదల చేయని కేంద్రం
అసెంబ్లీలో స్పష్టీకరించిన సిఎం కెసిఆర్

హైదరాబాద్,మార్చి7(ఆర్ఎన్ఎ): సీఏఏపై చాలా అనుమానాలు ఉన్నాయని సీఎం కేసీఆర్ అన్నారు. సీఏఏపై అసెంబ్లీలో ఎంతసేపనైనా చర్చిస్తామని వెల్లడించారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు సీఏఏను వ్యతిరేకిస్తూ తీర్మానం చేశాయని గుర్తుచేశారు. సీఏఏను పార్లమెంటులోనే వ్యతిరేకించినట్లు పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా సీఎం కేసీఆర్ జోక్యం చేసుకుని మాట్లాడారు. ఎన్నార్సీ, ఎన్‌పీఆర్, సీఏఏపై దేశంలో అతిపెద్ద చర్చ జరుగుతోందని తెలిపారు. దీనిపై ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలను వెల్లడిస్తే తీర్మానం చేసి పంపుతామన్నారు. ఎవరి అభిప్రాయం ఎలా ఉన్నా, కేంద్రం తీరు ఎలా ఉన్నా మన అభిప్రాయాలను కేంద్రానికి తెలియచేద్దామని అన్నారు. ఇందులో బిజెపి సభ్యుడు రాజాసింగ్, ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ అభిప్రాయాలు కూడా చెప్పవచ్చన్నారు. ఇక జీఎస్టీ డబ్బులు కేంద్రం నుంచి రావట్లేదని సీఎం కేసీఆర్ అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి జీఎస్టీ బకాయిలు రావడం లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ శాసనసభలో ప్రకటించారు. జీఎస్టీ విషయంలో ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ వ్యాఖ్యలను సమర్థిస్తున్నానని సీఎం చెప్పారు. శాసనసభ సమావేశాల్లో పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)పై విస్తృతంగా చర్చ జరగాలని సీఎం తెలిపారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు సహజం. పౌరసత్వ సవరణ చట్టం దేశాన్ని కుదిపేస్తోంది. సీఏఏపై చర్చ ఒకరోజుతో అయ్యేది కాదు. సీఏఏపై చర్చ అంటే అంతర్జాతీయ స్థాయిలో దేశభవిష్యత్ గురించి మాట్లాడటమే. బీజేపీ ఎమ్మెల్యే కూడా తన వాదన వినిపించవచ్చు. సీఏఏపై అందరి సభ్యులకు అవకాశం కల్పించాలని స్పీకర్‌ను కోరుతున్నా. సీఏఏపై ఎవరి అభిప్రాయం వారు వెల్లడించొచ్చు. సీఏఏ విషయంలో బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా సవివరంగా మాట్లాడొచ్చు. సీఏఏ చాలా కీలకమైన అంశం, దీనిపై పూర్తిస్థాయిలో చర్చ జరగాలన్నారు. సీఏఏపై అన్ని పార్టీల వారికి అవకాశం ఇస్తాం. ఎన్పీఆర్, సీఏఏ విషయంలో ఏ పార్టీకి ఉండే అభిప్రాయాలు ఆ పార్టీకి ఉంటాయి. సీఏఏపై మేం ఇప్పటికే పార్లమెంట్‌లో వ్యతిరేకించాం. దేశవ్యాప్తంగా ఐదారు అసెంబ్లీల్లో చర్చ జరిగింది. రాష్ట్రాల అభిప్రాయాన్ని కేంద్రం అంగీకరిస్తుందా లేదా అన్నది తర్వాత చూడాలి. 40-50 మంది చనిపోయిన సీరియస్ అంశంపై కచ్చితంగా చర్చ జరగాలి. మన మనోభావాలు కేంద్రానికి తెలియజేయాలి. సభలో ఎవరు ఏం చెప్పినా విందాం..తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపేటప్పుడు చర్చ పెడతామని కెసిఆర్ అన్నారు. సీఏఏపై దేశంలో ఉద్విగ్న వాతావరణం ఉంది. సీఏఏపై జరిగే చర్చ ఒక రోజుతో అయ్యేది కాదు. అంతర్జాతీయ స్థాయిలో మన దేశ మంచి చెడ్డలు ఆధారపడి ఉన్నాయి. వచ్చే తరాలపై పడే ప్రభావాన్ని మనమంతా చర్చించాలి. సీఏఏపై రెండు మూడు గంటలైనా సభలో చర్చిద్దాం. సభ అంతిమ ఉద్దేశాన్ని కేంద్రానికి తెలియజేద్దాం. సీఏఏపై సభలో మాట్లాడాలని కేబినెట్‌లో ఇంతకు ముందే తీర్మానం చేసిశామని సీఎం కేసీఆర్ గుర్తుచేశారు.

పాఠశాలల మూసివేతపై తప్పుడు సమాచారం సరికాదు

రాజాసింగ్ వ్యాఖ్యలపై సీఎం కెసిఆర్ అభ్యంతరం
14వ ఆర్థికసంఘం తదితర నిధుల మళ్లింపు చేశారన్న రాజాసింగ్

హైదరాబాద్,మార్చి7(ఆర్ఎన్ఎ): సభలో మాట్లాడేప్పుడు లెక్కలు సరిగా చెప్పాలని,పాఠశాలల మూసివేతపై ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలు సరికావని సిఎం కెసిఆర్ అన్నారు. 9వేల పాఠశాలలు మూసివేశామని చెప్పడం సరికాదన్నారు. తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై చర్చ వాడివేడిగా సాగుతోంది. అధికారపక్షంపై ప్రతిపక్షం కాస్త ఘాటుగా విమర్శలు సంధిస్తోంది. ముఖ్యంగా బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తన సూటి ప్రశ్నలతో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేశారు. రాజాసింగ్ తన ప్రతి మాటలో కేంద్రం ప్రస్తావన పరోక్షంగా తీసుకొచ్చారు. కేసీఆర్ కిట్ స్కిమ్ గురించి మాట్లాడుతూ.. గర్భిణి స్త్రీలకు ఆరు వేలు రూపాయలు ఇస్తున్నారని రాజాసింగ్ అనగానే... టీఆర్ఎస్ సభ్యులు 12వేల రూపాయలు అంటూ పెద్దగా చెప్పారు. గర్భిణి స్త్రీలకు కేంద్రం కూడా ఆర్థిక సాయం అందిస్తున్న విషయం తెలిసిందే. ఆ విషయాన్ని పరోక్షంగా రాజాసింగ్ ప్రస్తావించారు. కేసీఆర్ కిట్‌లో కేంద్రం నుంచి ఎంత వచ్చాయో చెప్పాలనగానే ఏమీ లేదనే సంకేతంలో సీఎం కేసీఆర్ నవ్వుతూ చేయెత్తి చూపారు. సీఎం చేయెత్తగానే అధికార పార్టీ సభ్యులు కూడా ఆయన్ను ఫాలో అయ్యారు. రాజాసింగ్ మాట్లాడుతూ.. గుడుంబా తయారీదారుల గురించి తనకు తెలుసన్న సీఎం కేసీఆర్.. వారి మాటే మర్చిపోయారని విమర్శించారు. ధూల్‌పేట్‌కు వస్తానని స్వయంగా తనతో చెప్పారని.. ఎంతో మంది గుడుంబా తయారీదారులు ఉన్నారని చెప్పిన ఆయన.. వారిని ఆదుకుంటామని మాటిచ్చారని... కానీ, ఇప్పటి వరకు రాలేదన్నారు. సార్ దగ్గర సమయం లేనట్టుందని వ్యాఖ్యానించారు. గుడుంబా తయారీని అరికట్టేందుకు ఎంతమందికి ఆర్థికసాయం అందించారన్న విషయం గవర్నర్ ప్రసంగంలో లేదన్నారు. అలాగే తెలంగాణ రావాలని.. ఎంతో మంది యువకులు ప్రాణం త్యాగం చేశారని.. కొంతమంది మాత్రం తామే తెచ్చామన్నట్టుగా చెబుతున్నారన్నారు. అమరుల కుటుంబాలకు పది లక్షలు ఇచ్చారని అన్నారని.. ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గవర్నర్ ప్రసంగంలో చెప్పించా రని.. అయితే ఎంత మందికి ఇచ్చారన్న డేటా గవర్నర్ ప్రసంగంలో లేదన్నారు. ఇక రైతుల ఆత్మహత్యల అంశంలోనూ టీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ అన్నట్టుగా సాగింది. ఆత్మహత్య చేసుకున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు పరిహారం ఇస్తుందని అనగానే.. టీఆర్ఎస్ నుంచి 5 లక్షలు అని పెద్దగా కేకలు వేశారు. పది లక్షలు ఇచ్చినా బాగుంటుందని రాజాసింగ్ అన్నారు. తాను చెప్పే సంఖ్యలో ఏదైనా తేడా ఉండొచ్చని.. కానీ తాను చెప్పే ది అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎంత మంది రైతులు ఆత్మహత్యలు చేసుకు న్నారు.. ఎంత పరిహారం ఇచ్చారన్న లెక్క ఉండాలి కదా అని వ్యాఖ్యానించారు. సమ యం ఎక్కువగా తీసుకుంటున్నారని స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి అనగానే.. తనకు సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అపో జిషన్ లేకుండా చేశారని.. ఉన్నవాళ్లకైనా సమయం ఇవ్వాలని వ్యంగ్యంగా వ్యాఖ్యానిం చారు.

మహిళా ప్రముఖులకు తెలంగాణ అవార్డులు

అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుకగా ఎంపిక
వివిధ రంగాల్లో సేవలకు గుర్తింపుగా లక్ష నగదుతో నేడు సత్కారం
మంగ్లీ తదితరులకు దక్కిన గౌరవం

హైదరాబాద్,మార్చి7(ఆర్ఎన్ఎ): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన 30 మంది ప్రముఖ మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులను ప్రకటించింది. మొత్తం 20 రంగాల్లో 30 మంది మహిళలకు అవార్డులు ప్రకటించారు. అవార్డులకు ఎంపికైన వారిలో వ్యవసాయం, సామాజిక సేవ, వ్యాపార, జర్నలిజం, నృత్యం, పెయింటింగ్, విద్య, వైద్య, జానపదం, క్రీడా, సాహిత్యం, నాట్యం, సంగీతం తదితర రంగాలకు చెందిన మహిళలు ఉన్నారు.

జానపద కళారంగంలో మంగ్లీ సత్యవతి, సోషల్ మీడియా విభాగంలో మిల్కూరి గంగవ్వ, వ్యవసాయ రంగంలో బెగారి లక్ష్మమ్మ, జర్నలిజంలో జీ. నిర్మల రెడ్డితో పాటు మరికొందరు అవార్డుకు ఎంపికయ్యారు. ఇటీవల వెయిట్ లిఫ్టింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన దీక్షిత, స్విమ్మింగ్‌లో స్ఫూర్తిదాయక ప్రదర్శన చేసిన శ్యామల గోలీ అవార్డుకు ఎంపికయ్యారు. ఎంపికైన 30 మంది మహిళలకు ప్రభుత్వం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రూ. 1 లక్ష నగదు రివార్డుతో సత్కరించనుంది. తన పాటలతో తెలుగు రాష్ట్రాల ప్రజల మనసులు దోచుకున్న మంగ్లీ సత్యవతి..గాయనిగా, బుల్లితెర యాంకర్‌గా, నటిగా అందరికీ పరిచయమే. 'మాటకారి మంగ్లీ' ప్రోగ్రామ్ ద్వారా తన కెరీర్‌ను ప్రారంభించిన ఆమె ఇప్పటికే పలు చిత్రాల్లో పాటలు పాడారు. మంగ్లీ నాన్న బాలు నాయక్ జానపద పాటలు పాడేవారు. అలా తండ్రిని చూస్తూ పెరిగిన మంగ్లీకి పాటలంటే ఇష్టం కలిగింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, ఉగాది, వినాయక చవితి, బతుకమ్మ, బోనాలు, సమ్మక్క- సారక్క జాతరల సందర్భంగా ఆమె పాటలు పాడి ఎంతో గుర్తింపు తెచ్చుకున్నారు. యూట్యూబ్ సంచలనం గంగవ్వ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అచ్చమైన తెలం గాణ భాష, యాస, అమాయకమైన చూపు లు, లోకల్ పంచ్‌లతో తెలుగు ప్రజలకు దగ్గరైంది. 'మై విలేజ్ షో' యూట్యూబ్ ఛానెల్‌లో గంగవ్వ పాత్రలో ఆమె నటన అద్భుతం. పల్లెటూరి సంస్కృతిని చాటి చెబు తూ ప్రజాదరణ పొందడంతో సినిమాల్లోకి రంగం ప్రవేశం చేశారు. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్, మల్లేశం చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు ఆమె. గంగవ్వది.. జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని లంబాడిపల్లి గ్రామం.

మిషన్ భగీరథతో ఫ్లోరోసిస్‌కు అడ్డుకట్ట వేశాం : సీఎం కేసీఆర్

హైదరాబాద్ , మార్చి 7: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంతో నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్‌కు అడ్డుకట్ట వేశామని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చకు సీఎం కేసీఆర్ సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ..మిషన్ భగీరథ అద్భుత పథకం అని అన్నారు. ఈ పథకాన్ని యావత్ దేశం ప్రసంశించింది అని సీఎం తెలిపారు. మిషన్ భగీరథపై అన్ని వివరాలు తీసుకొని సభకు వచ్చి మాట్లాడుతుంటే కాంగ్రెస్ నాయకులు పారిపోయారు. సభలో పిచ్చికూతలు కూసినా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో 334 ఆవాసాలకు నీళ్లు ఇస్తున్నామని తెలిపారు. ఈ విషయం ఆ సభ్యుడికి తెలియదా? అని సీఎం ప్రశ్నించారు. ఈ పథకం కోసం ఇప్పటికే రూ. 41 వేల కోట్లు ఖర్చు చేశాం. మరో రూ. 3వేల కోట్లకు టెండర్లు పిలుస్తామని సీఎం తెలిపారు. మిషన్ భగీరథ పథకాన్ని పలు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయని కేసీఆర్ పేర్కొన్నారు.

పాతబస్తీ సమస్యలపై దృష్టి పెట్టండి

అసెంబ్లీలో అక్బరుద్దీన్ వినతి

హైదరాబాద్,మార్చి7(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా అక్బరుద్దీన్ మాట్లాడుతూ.. టీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలకు అపార నమ్మకముందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వానికి రెండోసారి కూడా ప్రజలు జై కొట్టారన్నారు. మైనార్టీల కోసం ప్రభుత్వం బ్జడెట్‌లో రూ.2 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిస్తోందని.. జీఎస్టీ వల్ల రాష్ట్రంలో చిన్న పరిశ్రమలు భారీగా నష్టపోయాయన్నారు. అయితే పాతబస్తీలో అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించారు. ఉస్మానియా ఆసుపత్రిని బాగు చేయడం, మెట్రో నడపడం వంటి సమస్యలు అలాగే ఉన్నాయన్నారు.

చరిత్రలో నేటినిజం



కం॥ "సాహిర్ లూధియాన్వీ"
సామాసమును గాంచె చిత్రసాహిత్యములో
మావరత్న్యము పెంచె - ప్రజలు
కావాఖ్యానించి సారు కవివరుడు చునే!!

(మార్చి 8 హిందీ సినిమా కవి సాహీర్ లూథియాన్వీ జననం...)

-రాధశ్రీ
సెల్: 9494481210

మిషన్ భగీరథతో నల్లగొండ ఫ్లోరోసిస్‌కు అడ్డుకట్ట

దాదాపుగా పూర్తి కావచ్చిన మంచినీటి పథకం
పూర్తికాని చోట్ల త్వరలోనే పూర్తి చేస్తాం
దీనిపై విమర్శలు సరికాదు..కాంగ్రెస్ తీరుపై అభ్యంతరం
ధన్యవాద తీర్మానంపై సమాధానంలో సిఎం కెసిఆర్

హైదరాబాద్,మార్చి7(ఆర్ఎన్ఎ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంతో నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్‌కు అడ్డుకట్ట వేశామని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చకు సీఎం కేసీఆర్ సమాధానం చెబుతూ..ఈ పథకం ద్వ ఆరా బంజారాహిల్స్,జూబ్లీహిల్స్ ప్రజలు ఏ నీరయితే తాగుతున్నారో..మారుమూల గ్రామాల ప్రజలు కూడా అవే తాగుతున్నారని అన్నారు. మిషన్ భగీరథ అద్భుత పథకం అని. దీనిని ప్రతి ఒక్కరూ అభినందించాలని అన్నారు. ఈ పథకాన్ని యావత్ దేశం ప్రశంసించింది అని సీఎం తెలిపారు. మిషన్ భగీరథపై అన్ని వివరాలు తీసుకొని సభకు వచ్చి మాట్లాడుతుంటే కాంగ్రెస్ నాయకులు పారిపోయారు. సభలో పిచ్చికూతలు కూసినా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో 334 ఆవాసాలకు నీళు ఇస్తున్నామని తెలిపారు. ఈ విషయం ఆ సభ్యుడికి తెలియదా? అని సీఎం ప్రశ్నించారు. ఈ పథకం కోసం ఇప్పటికే రూ. 41 వేల కోట్లు ఖర్చు చేశాం. మరో రూ. 3వేల కోట్లకు టెండర్లు పిలుస్తామని సీఎం తెలిపారు. మిషన్ భగీరథ పథకాన్ని పలు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయని కేసీఆర్ పేర్కొన్నారు. దాదాపు మొత్తంగా పథకం పూర్తి కావచ్చిందని, ఎక్కడో కొన్నిచోట్ల కొంత పెండింగ్‌లో ఉన్నదానిని పట్టుకుని తప్పుపట్టడం సరికాదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచి పనుల గురించి మనం మాట్లాడే మాటలు వినలేకనే.. కాంగ్రెస్ పార్టీ నాయకులు పారిపోయారు. వినే దమ్ము కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదన్నారు అధికారంలో శాశ్వతంగా ఎవరూ ఉండలేరు. కాంగ్రెస్ పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. కాంగ్రెస్ దేశ వ్యాప్తంగా 4 శాతం ఓట్లకు పరిమితమైంది. ఎల్లప్పుడూ అధికారం కోసమే కాంగ్రెస్ పార్టీ తాపత్రయం అని సీఎం పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే చక్కగా గెలిచినట్టు.. మేము గెలిస్తే పైసలిచ్చి గెలిచినట్టా? అని సీఎం ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో మంచి జరిగినా, చెడు జరిగినా ప్రజలు గమనిస్తున్నారు. ప్రజల దయతోనే మనం అధికారంలో ఉంటామని సీఎం స్పష్టం చేశారు. ఇందిరాగాంధీ లాంటి వారు కూడా సామాన్యుల చేతిలో ఓడారు అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఈ దుస్థితో ఉందనడానికి సభలో వారి తీరే నిదర్శనమని చెప్పారు. కాంగ్రెస్ నిరాశ, నిస్పృహలు కళ్ల ముందు కనిపిస్తున్నాయి. రాజకీయాల్లో అధికారమే పరమావధిగా ఉండకూడదు. ప్రజాస్వామ్య రాజకీయాల్లో గెలుపోటములు సహజం. 2014 ఎన్నికల్లో 63 స్థానాలను గెలుచుకున్నాం. 2018 ఎన్నికల్లో 88 స్థానాలను గెలుచుకునే సరికి కాంగ్రెస్‌కు మతి పోయిందన్నారు. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేశారని కాంగ్రెస్ నాయకులు రెండునెలల పాటు పాట పాడారు. జడ్పీలన్నీ బ్యాలెట్ పేపర్‌పైనా గెలుచుకున్నామని సీఎం తెలిపారు. ఈవీఎంలు అయినా, బ్యాలెట్ అయినా టీఆర్ఎస్సే గెలిచింది అని సీఎం స్పష్టం చేశారు. ప్రజా జీవితంలో ఉండటమనేది ఒక మంచి అవకాశమని చెప్పారు సీఎం.

దేశంలో 31కి చేరిన కరోనా బాధితుల సంఖ్య

ప్రపంచవ్యాప్తంగా 4వేలకు చేరిన మృతుల సంఖ్య

న్యూఢిల్లీ,మార్చి7(ఆర్ఎన్ఎ): దేశంలో కరోనా బాధితుల సంఖ్య 31కు చేరింది. అయితే బాధితుల పరిస్థితి నిలకడగా ఉందంటున్న కేంద్రం.. 30ఎయిర్ పోర్టుల్లో స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తున్నట్టు తెలిపింది. కరోనా కట్టడికి హరియాణలో క్వారంటైన్ సౌకర్యాలను ఏర్పాటు చేసిన ఆర్మీ.. సికింద్రాబాద్, జైసల్మేర్, సూరత్ గఢ్, చెన్నై, కోల్ కతాలకు దీన్ని విస్తరించింది. ఇదిలాఉంటే కరోనా దృష్ట్యా తాజ్ మహల్‌ను మూసివేయాలంటున్నారు ఆగ్రా అధికారులు. విదేశీ పర్యాటకులతో కరోనా వ్యాప్తి చెందే అవకాశాలున్నాయంటున్నారు. ఇక పోతే కరోనా కల్లోలానికి ప్రపంచవ్యాప్తంగా మృతుల సంఖ్య 4వేలకు చేరింది.కేసుల సంఖ్య ఇంచుమించు లక్ష దాటింది. ఒక్క చైనాలోనే 3వేల మందికి పైగా మరణించగా దక్షిణ కొరియా, జపాన్, ఇరాన్, అమెరికా, ఇటలీ, జర్మనీ, ఫ్రాన్స్‌లలో కరోనా ప్రభావం ఎక్కువగా ఉంది. భూటాన్, సెర్బియా, కామరూన్, వాటికన్ సిటీలో కొత్తగా కరోనా కేసులు వెలుగు చూశాయి. సౌత్ కొరియాలో 6593మంది మంచాన పడితే.. ఇరాన్ లో 4747కేసులు నమోదు అయ్యాయి. ఇటలీలో బాధితుల సంఖ్య 4636కు చేరింది. యూకేలో 163, యూఎస్ లో 148మంది బాధితులు చికిత్స పొందుతున్నారు. 89దేశాల్లో కరోనా కేసులు పెరుగుతుండడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వాలు కరోనా కట్టడికి మరిన్ని పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని డబ్ల్యూహెచ్‌వో హెచ్చరించింది.

నగరంలో కరోనా వ్యాప్తి లేదు

ఎవరూ ఆందోళన చెందవద్దు
సామాజిక మాధ్యమాల్లో పుకార్లు ప్రచారం తగదు
ఐటి కంపెనీలతో సీపీ సజ్జనార్ చర్చ

హైదరాబాద్,మార్చి7(ఆర్ఎన్ఎ): నగరంలో కరోనా లేదని.. ఎవరూ కంగారు పడొద్దని సైబరాబాద్ సీపీ, 'కరోనా' నోడల్ అధికారి సజ్జనార్ తెలిపారు. జ్వరం ఉంటే తప్ప మాస్కులు ధరించాల్సిన అవసరం లేదని సూచించారు. అధికారికంగా వెలువడిన వార్తలనే నమ్మాలని, సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు ఫార్వర్డ్ చేయొద్దని పేర్కొన్నారు. కరోనాపై ఐటీ కారిడార్‌లో నెలకొన్న గందరగోళాన్ని తొలగించేందుకు సొసైటీ ఫర్ సైబర్ సెక్యూరిటీ కౌన్సిల్‌తో పాటు పలు కార్పొరేట్ కంపెనీల యాజమాన్యాలు, ఉన్నతాధికారులతో సీపీ సజ్జనార్ గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ నగరంలో కరోనా లేదని తెలిపారు. కరోనాపై ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని చెప్పారు. జ్వరం ఉంటే తప్ప.. మాస్కులు ధరించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రహేజా మైండ్ స్పేస్ ఉద్యోగికి కరోనా ఉన్నట్టుగా సోషల్ మీడియాలో వచ్చిన వదంతులను ఆయన తోసిపుచ్చారు. మైండ్ స్పేస్ ఐటీ సముదాయంలో ఓ ఉద్యోగికి కరోనా సోకినట్టుగా వెలువడిన వార్తల్లో నిజం లేదని వెల్లడించారు. పుణె నుంచి వచ్చిన నివేదికలో ఫలితం నెగెటివ్‌గా వచ్చిందని నిర్ధారించారు. నగరంలో అసలు కరోనా లేదని అందరూ ప్రశాంతంగా ఉండాలని స్పష్టం చేశారు. వదంతులు వచ్చినప్పుడు వాటిని నియంత్రించిడానికి, నిజాలు నిర్ధారించుకోవడానికి పలు సూచనలు చేశారు. వైరస్ వ్యాప్తిపై సోషల్ మీడియాలో వెల్లువలా వస్తున్న పుకార్లను నమ్మవద్దని ఐటీ సంస్థలకు సూచించారు.

శతమానం దాటినా మహిళకు రక్షణ శూన్యం!

నేటినిజం
ఆదివారం 8-3-2020

మహిళాదినోత్సవానికి శతమానం దాటింది. అస్తిత్వ పోరాటంలో భాగంగా సమాన హక్కుల కోసం న్యూయార్ మహిళలు ఆవేశపడిన రోజును గుర్తుచెయ్యకోవడంలో ఇప్పటికే వందేళ్ళు నిండిపోయిందే కానీ నేటికీ మహిళా సాధికారితను ఎండమావిలా మిగుల్చుతున్న సంఘటనలు కోకొల్లలు. అందులో మనమూ ఒకరమే! విశ్వవ్యాప్తంగా స్త్రీలకు సమానత్వం ఇప్పటికీ తీరని కలగానే మిగిలిపోయిందనే ఐరాస నివేదిక. నిర్ణయం తీసుకోవడంలో ఇంకా వారెంతో వెనుకబడే ఉన్నారని ఇటీవలే స్పష్టీకరించింది. వందేళ్ల క్రితం ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ ప్రభృత దేశాలతో పోల్చితే భారతీయ మహిళలది ఖచ్చితంగా వెనుకబడిన స్థానమే! కుటుంబంలో తల్లిగా, ఇల్లాలిగా, మహిళలు అందించే సేవలు వెలకట్టలేనివి అన్న సుప్రీంకోర్టు ఇటీవలి వ్యాఖ్యలు అక్షర సత్యాలు. నేడు మహిళా సంక్షేమం కొయ్యగుర్రం తంతనే గుర్తుకు తెస్తోంది. మహిళా సాధికారితకు చట్టసభల్లో వారి ప్రాతినిధ్యమే ప్రామాణికం. మనది ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యం అనేది పేరులోనే ఉందంటే అతిశయోక్తి కాదు. రాజకీయాల్లో తాము గద్దెనెక్కించింది కేవలం వెనకుండి వారి అభ్యున్నతిని సాధించడానికే అన్నట్టుగా ఉంది. రాజకీయ స్త్రీమూర్తులు కేవలం ఎన్ని శిఖరాలను అధిరోహించినా కేవలం చూడడానికే అన్నట్లుగా ఉంది. వారు చేసే పనుల్లో దేశ భవితవ్యాన్ని తలపించే విధాన రచనలో సమాన భాగస్వామ్యంకోసం వందేళ్ళక్రితం జాగృత మహిళ నినదించింది. నేడు ప్రపంచవ్యాప్తంగా ఎంతో కష్టంలో మూడింట రెండు వంతుల శ్రమ స్త్రీలదే అయినా ఆదాయంలో మాత్రం వారి వంతు కేవలం పదిశాతమే! అభివృద్ధి చెందుతున్న దేశాలలో 80 శాతం ఆహారోత్పత్తికి పాటుపడుతున్న మహిళల పేరిట ఒక్కశాతం భూములున్నాయన్నది నమ్మలేని మనం జీర్ణించుకోలేని నిజం.

అహింస పునర్నవ్య స్త్రీమూర్తి! అని జాతిపిత మహాత్మాగాంధీ చెప్పిన భాష్యం మనవారు ఎపుడో మరిచిపోయారు. హింసకు, వేదనకు, అన్యాయానికి, నిలువెత్తు రూపంగా మహిళల దురవస్థ ఇప్పటికీ కళ్ళకు కనబడుతూనే వుంది. అయినా నేడు తన సొంతకాళ్ళమీద నిలబడగలిగిన భవిష్యత్తుతోపాటు దేశ సంస్థానగతిని నిర్దేశించగల స్థాయిని సంతరించుకోవడమే మహిళా సాధికారిత అసలు లక్ష్యం. స్త్రీల భాగస్వామ్యంతోనే సమాజం అభివృద్ధి సాధించగలదని బాపూజీ ఉద్బోధకు ఇదే మూలం. అయినా మహిళల పట్ల దాడులు, దౌర్జన్యాలు, వరకట్నవేధింపులు, బాలికలూ మహిళల అక్రమ తరలింపుల వీటన్నింటిని సమర్థంగా నిరోధించడానికి అన్నట్లు ఏ చట్టాలు తెచ్చినా అవన్నీ ఒట్టి మాటలేకాని చేతల్లో కనబడటంలేదు. అధికారం కూడా మనదేశం జాతీయస్థాయిలో అగ్రస్థానం. చట్టసభల్లో స్త్రీ ప్రాతినిధ్యం ఉన్న 20 దేశాల్లో పదిహేడుచోట్ల ఏదో రూపంలో రిజర్వేషన్లు ఉన్నాయన్న యునిసెఫ్ నివేదిక చెప్పింది. మహిళాభ్యుదయం కేవలం రాజకీయ నినాదమైంది. రాజకీయ అధికారానికి నేతల సంకుచిత మనస్తత్వానికి పరిమితమైంది. ఇవన్నీ సమసిపోవాలి! అపుడే భారతావనికి మహిళాదినోత్సవాలు..!! లేకుంటే ఇవన్నీ ఒట్టి ప్రగల్భాలే..!!

మహిళల రక్షణలో ముందున్న షీటీమ్స్

హైదరాబాద్,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): తెలంగాణలో మహిళల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేశాక మంచి ఫలితాలు వస్తున్నాయి. మహిళలకు అండగా బాగా పనిచేస్తున్నాయి. మహిళా దినోత్సవం సందర్భంగా అనేక కార్యక్రమాలతో చైతన్యం చేపట్టారు. ఇకపోతే షీ టీమ్స్ బాధ్యతను నిర్వహిస్తున్న స్వాతి లక్రా కృషి ప్రశంసనీయం. సిటీ పోలీస్ తరఫున ఈనెల 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు కార్యక్రమాలు చేపట్టారు. షీటీమ్స్ ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తవుతున్నందున పాతబస్తీ చార్మినార్ వద్ద '5కే రన్ ఫర్ ఉమెన్ సేఫ్టీ' కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ,డీజీపి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కోటీ ఉమెన్స్ కాలేజ్ లో కూడా ఉమెన్స్ డే సందర్భంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. డయల్ 100, మహిళా భద్రత, షీ టీమ్స్ గురించి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నట్లు నగరపోలీస్ కమిషనర్ అంజనీ కుమార్ తెలిపారు. గడిచిన రెండు నెలల్లో 90కేసులు మహిళల వేధింపులపై నమోదయ్యాయని ఆయన చెప్పారు. 270 పోకిరీలకు కౌన్సిలింగ్ ఇచ్చామని అన్నారు. ఉమెన్ సేఫ్టీ విషయంలో గత రెండు నెలల్లో 4 అత్యాచారాల కేసులతో 4గురు నిందితులకు శిక్ష ఖరారు అయిందని తెలిపారు. ఉమెన్స్ డే సందర్భంగా సిటీ పోలీస్ నిర్వహించే కార్యక్రమాలలో మహిళలు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నట్లు అంజనీ కుమార్ చెప్పారు.

స్వర్ణ సింధు తెలుగువారికి గర్వకారణం

భారత కీర్తిపతాకను రెపరెపలాడించిన దిగ్గజం

హైదరాబాద్,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): క్రీడారంగంలో మెరుపులు పూయిస్తున్న ఎందరో మహిళా క్రీడాకారులు భారత కీర్తిపతాకాన్ని ఆకాశంలో ఎగురవేశారు. సానియా మిర్జా,సైనా నెహ్వాల్, పీవి సింధు, మేరీ కోమ్ వంటి వారు ప్రస్తుత సమాజంలో ఇంకా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. వారు క్రీడారంగంలో చేస్తున్న కృషి భారత ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది. ఇందులో తెలుగమ్మాయి పివి సింధు ఎన్నో అద్భుతాలతో రాణించి ప్రపంచ దృష్టిని దక్కించుకుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణంతో మెరిసిన పి.వి.సింధు కృషి అభినందనీయం. ఆమె ఎలాంటి ప్రోత్సాహం లేకుండానే రాకెట్ పట్టి ఎంతో కఠిన దీక్షతో ఈ దశకు చేరుకుంది. ఈ యజ్ఞంలో ఆమె ఎక్కడా తడబాటుకు గురికాకుండా, ఆత్మస్థయిర్యం కోల్పోకుండా అప్రతిహతంగా ముందుకు సాగిన తీరు అభినందనీయం. ఇంతటి ఘనకీర్తి సాధించడానికి వ్యక్తిగతంగా ఆమె కష్టపడితే ఆమె కష్టానికి తల్లిదండ్రులు, కోచ్ పుల్లెల గోపీచంద్ తోడ్పడ్డారు. అయితే ఆర్థికంగా కూడా ఆమె ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆరుసార్లు ప్రపంచ చాంపియన్‌షిప్‌లో పోటీపడినా స్వర్ణం గెలవడం సింధుకు మరచిపోలేని అనుభూతిగా మిగిలింది. గతంలో వరుసగా రెండేళ్లు సెమీ ఫైనల్ చేరి కాంస్య పతకాలతోనే సరిపెట్టుకుని, ఆ తర్వాత వరుసగా రెండేళ్లు ఫైనల్ చేరినా రజత పతకానికే పరిమితమైంది.

పక్కా ప్రణాళికతో సిద్ధమై అనుకున్నది సాధించి, విశ్వకిరీటాన్ని అందుకొన్న తొలి భారత క్రీడాకారిణిగా గణుతికెక్కింది. ఓ స్వర్ణం, రెండు రజతాలు, రెండు కాంస్యాలతో కలిపి ఐదు ప్రపంచ చాంపియన్‌షిప్ పతకాలతో చైనా దిగ్గజ షట్లర్ వాన్ జింగ్ సరసన చోటు దక్కించుకుంది. 'రియో'తో మొదలైన జోరును ఇంకా కొనసాగిస్తున్న సింధు ప్రపంచ టోర్నీ స్వర్ణంతో తన స్థాయిని మరింత పెంచుకుంది. నిజానికి రియోలో ఒలంపిక్స్‌లో సింధు రజత పతకం, సాక్షి కంచు పతకం సంపాదించడంతో భారత్ పరువు నిలిపారు. అయితే ఒలంపిక్స్ పట్టికలో మనం ఎప్పుడూ కింది నుంచి ఫస్ట్ ఉండడానికి ప్రయత్నిస్తున్నాం.

సింధులాంటి వారు పతకాలు సాధించారంటే అందులో ప్రభుత్వాల ఘనకార్యం ఏమీ లేదు. వారు తమ సొంతంగా ఆట నేర్చుకుని మన పరవును నిలబెట్టేందుకు ప్రయత్నించారు. నిజానికి ముందునుంచే ప్రభుత్వాలు వీరిని ప్రోత్సహించి ఉంటే బంగారు కొండల్లా మెరిసేవారు. బేటీ బచావో..బేటీ పడావో నినాదంగా మారరాదు. సింధును స్ఫూర్తిగా తీసుకుని ఆడపిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలి. ఆడపిల్లల క్రీడలకు, విద్యకు ఉచిత సౌకర్యాలు, మినహాయింపులు ఇవ్వాలి. అలా చేయడం ద్వారా సింధు లాంటి ఎందరినో తయారు చేసుకోవాలి. సింధు సాధించిన విజయంతో దేశంలో బ్యాడ్మింటన్‌కు మరింత ఊపు వస్తుందనడంలో సందేహం లేదు. సింధు గెలిచిన స్వర్ణపతకం దేశంలో షటిల్ విప్లవానికే కాకుండా క్రీడా విప్లవానికి, ప్రభుత్వాలు కళ్లు తెరవడానికి తెరతీయాలని కోరుకుందాం. సైనాకు తోడు సింధు, కశ్యప్, జ్వాల, అశ్విని లాంటి క్రీడాకారిణులు కూడా ప్రపంచ స్థాయికి ఎదగడంతో రాకెట్‌కు మరింత ఊపొచ్చింది. ఇప్పటిదాకా భారత బ్యాడ్మింటన్‌లో సాధించిన పురోగతి అంతా ఒక ఎత్తయితే.. సింధు స్వర్ణం గెలవడం మరో ఎత్తు.

క్రికెట్‌కు ఇచ్చిన ప్రాధాన్యం మిగతా క్రీడలకేది

మహిళా అథ్లెట్లకు మరింత ప్రోత్సాహం అవసరం

హైదరాబాద్,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): భారత్ లాంటి విశాలమైన దేశంలో సవాళు ఉన్నప్పటికీ, గ్రామాల స్థాయిలో క్రీడలకు సంబంధించి మౌలిక సదుపాయాలు మెరుగుపడితే మహిళా అథ్లెట్లు మరింత మంది ముందుకొచ్చే అవకాశం ఉంటుంది. మెరుగైన శిక్షణ, పోషకాహారం లాంటి కారణాలతో ఇప్పటికీ దేశంలో క్రీడలు పట్టణ ప్రాంతాలకే పరిమితం అవుతున్నాయని చాలామంది నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చెస్‌కు కోటాలో ఉండాల్సినంత ఆదరణ లేదని గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి అభిప్రాయపడుతున్నారు. ఆమె ఇటీవల రష్యాలో స్కాట్లాండ్ లో ఫిడే ప్రపంచ గ్రాండ్ ప్రి విజేతగా నిలిచారు. ఢిల్లీ కామన్వెల్త్ గేమ్స్ తర్వాత దేశంలో క్రీడలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు చాలా మెరుగయ్యాయి. అయినప్పటికీ, అంతర్జాతీయ ప్రమాణాలతో పోల్చితే ఇంకా చాలా మెరుగవ్వాల్సి ఉంది. ఇప్పటికీ దేశంలో క్రికెట్‌దే ఆధిపత్యం. అయితే, క్రీడా అభిమానులు, మీడియా పురుషుల క్రికెట్ జట్టుకు ఇచ్చినంత ప్రాధాన్యత, మహిళా జట్టుకు ఇవ్వడంలేదు. క్రికెటర్లకు వచ్చినంత గుర్తింపు ప్రపంచ, ఏషియన్, కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్లకు రావడం లేదు. ఖేలో ఇండియా గేమ్స్‌లో బాలికలు పతకాలు సాధిస్తున్నారు. షూటింగ్‌లో పలు అంతర్జాతీయ పతకాలు సాధించిన 17 ఏళ్ల మను భాకర్ తనకు పెద్దగా ప్రచారం రావడం లేదని అంటోంది. కొన్ని చిన్న గ్రామాల్లో ఆటల గురించి ఏమాత్రం అవగాహన ఉండదు. పోలీస్ గురించి కొంతవరకు గ్రామాలకు తెలియదు. కానీ, కాస్త దృష్టి పెడితే ఆ ఊళ్లలోనే మెరుగైన ఆటగాళ్లు దొరుకుతారు. మహిళలు ధైర్యంగా ముందడుగు వేయాలి. అబ్బాయిల్లాగే తాము కూడా క్రీడల్లో రాణించగలమని నిరూపించాలి. సాంస్కృతిక, సంప్రదాయ అవరోధాలను అధిగమించాలి' అని సుమా శిరూర్ అంటున్నారు.

కమల్‌నాథ్ సర్కార్‌కు ధోకా ఏమీ లేదు: డిగ్గీరాజా

భోపాల్,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): త్వరలోనే మధ్యప్రదేశ్ ప్రభుత్వం కూలిపోనుందని వస్తున్న వార్తలు అవాస్తవమని, వాస్తవానికి తమ ప్రభుత్వానికి ఎలాంటి ధోకా లేదని కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ తేల్చి చెప్పారు. కమల్‌నాథ్ ప్రభుత్వంపై బీజేపీ కుట్ర చేసిందని, ఇప్పటికే కాంగ్రెస్ నేతలపై హార్స్ ట్రేడింగ్ నడుస్తోందని పలు వార్తలు వస్తున్నాయి. కొంత మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఓ హోటల్‌లో బీజేపీ నేతలు నిర్బంధించారని వారితోనే ప్రభుత్వాన్ని కూల్చబోతున్నట్లు దేశ వ్యాప్తంగా అనేక వార్తా కథనాలు వచ్చాయి. అయితే, వీటిపై స్పందించిన దిగ్విజయ్ సింగ్.. ఇవి అవాస్తవాలని తేల్చారు. బీజేపీ నేతలు డబ్బులు తీసుకొని ఎమ్మెల్యేలను కొనాలని చూస్తున్నారు. అయినా కమల్‌నాథ్ ప్రభుత్వానికి ఎలాంటి సమస్య లేదు. ముఖ్యమంత్రి అభ్యర్థన మేరకు హోటల్‌కి నేను ఇక్కడికి వచ్చి ఈ విషయాన్ని తెలుసుకున్నాను. మా ప్రభుత్వం శాతం క్షేమంగా ఉందని అన్నారు.

ఓ మహిళా మేలుకో...ఏలుకో !

హైదరాబాద్, మార్చి 7:అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఏటా జరుపుకుంటున్నా..మన సమాజంలో మహిళలకు ఉన్న అత్యున్నతస్థాయి గౌరవాన్ని మనమే దిగజార్చుకుంటున్నాం. వారిని ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నాం. అమ్మాయి కనిపిస్తే రేప్ చేయడమే లక్ష్యంగా దగుల్బాజీలు చెలరేగి పోతున్నారు. నిర్భయ కేసులో 8 ఏళు గడుస్తున్నా దోషులకు ఉరిశిక్ష వేసి కసితీర్చుకోలేక పోయాం. చట్టసభల్లో వారికి గౌరవం ఇచ్చేలా రిజర్వేషన్ బిల్లును తేలేక పోయాం. ఈ పరిస్థితులపై మనమంతా మహిళల హక్కులపై చర్చించాలి. వారి గౌరవానికి భంగం కలిగించే అంశాలపై యుద్ధం చేయాలి. అనేకానేక అవరోధాల మధ్య కూడా తమతమ రంగాలలో శక్తిమంతమైన మహిళగా నిరూపించుకుంటూనే ఉంది. వ్యక్తిత్వ హననం జరుగుతున్నా.. సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటూనే ఉంది. మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం. మహిళా సమానత్వమే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో పురుష సమాజం విఫలమయ్యిందనడంలో సదేహం లేదు. ఇక దీనిని సవాల్‌గా తీసుకుని మహిళలే తమ హక్కుల కోసం పోరాడాలి. వారే తమ గళాన్ని విప్పాలి. పురుషాహంకార సమాజాన్ని నిలదీయాలి. నిగ్గదీయాలి. తమ హక్కులను సాధించే వరకు పోరాన్ని కొనసాగించాలి. ఇక కారణాలు చెప్పుకోవడానికి ఏమీ లేదు.

ఎవరి కారణంగా మహిళా బిల్లు ఆగిపోయిందనడానికి లేదు. మోడీ ప్రభుత్వానికి సంపూర్ణ బలమున్నది. అన్నింటికి మించి ప్రధాన ప్రతిపక్షం అయిన కాంగ్రెస్ పార్టీ బేషరతుగా బిల్లుకు మద్దతు ఇస్తామని ప్రకటించింది. ఈ మహిళా దినోత్సవ కానుకగా అయినా ప్రధాని మోడీ ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో చిత్తశుద్ధితో బిల్లును గట్టెక్కించే బాధ్యత ఉంది. గతంలో లాగా కారాణలు లేదా సాకులు చూపే సమయమిది కాదు.

అలా చేస్తే ఇక బిజెపిని పూర్తిగా నమ్మరు. ఆరేళ్లుగా దీనిపై మాటమాత్రంగా అయినా మాట్లాడకుండా నెట్టుకొస్తున్న ప్రధాని మోడీ ఇక ఏ మాత్రం జాప్యం చేయకుండా ఈ సమావేశాల్లోనే బిల్లు పెట్టి పాస్ చేయించే బాధ్యత తీసుకోవడం ద్వారా భారతీయ మహిళలకు భరోసా కల్పించాలి. భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా గత రెండున్నర దశాబ్దాలుగా మహిళా బిల్లు మాత్రం గట్టెక్కలేక పోతోంది. లోక్‌సభలో సంపూర్ణ మెజార్టీ ఉన్నా మోడీ ప్రభుత్వం దీనిని ముందుకు తీసుకుని వచ్చే ప్రయత్నం చేయడం లేదు.

అయితే మోడీ మనసులో మహిళా బిల్లుకు సంబంధించిన ఆలోచనలను వెల్లడి కావడం లేదు. అనేక సదస్సులు,సమావేశాల్లో ప్రధాని మోడీ మహిళల ఔన్నత్యం గురించి మాట్లాడుతున్నా పార్లమెంటులో మాత్రం బిల్లు రావడం లేదు. మహిళా దినోత్సవం గుర్తున్నా విపక్షాలు చట్టసభల్లో ఈ అంశాన్ని మచ్చుకైనా ప్రస్తావించలేదు. కేవలం తమ రాజకీయ పబ్బం గడుపుకునే అంశాలతోనే గొడవలకు దిగడం తప్ప విపక్షాలకు కూడా మహిళా బిల్లుపై చిత్తశుద్ధి లేదని తేలిపోయింది. దీంతో గత కొన్నేళ్లుగా ఇది కోల్డ్ స్టోరేజిని దాటి రావడం లేదు. త్వరలోనే మహిళల రిజర్వేషన్లపై ముందుకు సాగుతామన్న ఆకాంక్ష అలాగే ఉండిపోయింది. పాలనలో వారికి భాగస్వామ్యం కల్పించకుండా వారిని అణగదొక్కే కుట్రల్లో బిజెపి కూడా ముందే ఉంది. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఎందుకనో రాజకీయంగా ముందుకు సాకుండా అణగదొక్కుతున్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కారణంగా ఎందరో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. కానీ అసెంబ్లీ , పార్లమెంటుల్లో మాత్రం అవకాశాలు దక్కడం లేదు.

ఇలా వారిని అణచి వేయడం వల్ల 50శాతం జనాభా ఆకాంక్షలను కాలరాస్తున్న వారు అవుతున్నారు.

మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగాలి. చట్టసభల్లో మూడోవంతు రిజర్వేషన్లు ఎవరి దయాధర్మంగానో కాకుండా హుక్కుగా, సగౌరవంగా లభించాల్సి ఉంది. మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించినపుడే సామాజిక ప్రగతి సాధ్యపడుతుంది. ఏకాభిప్రాయ సాధన, ఉపకోటా పేరిట ఇంతకాలం రాజకీయం చేస్తూ వచ్చారు. మహిళాబిల్లుకు మద్దతు పలికే పార్టీల్ని కూడగట్టే యత్నాలను చేయాలి. మహిళల హక్కుల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోకుండా చూడాలి. ప్రజాస్వామ్యంలో కేవలం అధికారపక్షమే కాదు ప్రతిపక్షాలకూ, ప్రజలందరికీ పాత్ర ఉంటుంది. ఇది గమనించి అందరూ ముందుకు సాగాలి.మహిళల గొప్పతనాన్ని భారతీయ మహిళల ఆదర్శాలను ప్రముఖంగా ప్రస్తావించిన ప్రధాని ఈ సారయినా మహిళా బిల్లుకు మోక్షం కలిగించాలి. దేశంలో మహిళల స్థితిగతులు మారిపోతున్నట్లు చెప్పడం కాకుండా ..వారికి అధికారం కూడా అప్పగించాలి. మహిళలు సాధిస్తున్న విజయాలు, వారికిస్తున్న ప్రోత్సాహకాలను ఏకరువు పెట్టడం పక్కన పెట్టి చిత్తశుద్ధి చాటాలి. సమాన అవకాశాలు, సముచిత గౌరవం, సాధికారిత స్వప్నం అమల్లోకి వస్తేనే మహిళా లోకానికి సాకారమయ్యేది.

అవసరమైన చర్యలు తీసుకోవడానికి బదులుగా మొక్కుబడి చర్యలకు పాలకవర్గాలు పరిమితం కావడమే ఈ పరిస్థితికి కారణం.

వారికి చట్టసభల్లో సముచిత గౌరవం దక్కాలి. వారికి రిజర్వేషన్లు రావాలి. అప్పుడే తమ సమస్యలపై మహిళలు గళమెత్తే అవకాశం ఉంటుంది. ప్రభుత్వాలు ఏకపక్ష ధోరణితో మహిళలను విభజించి పాలిస్తుంచే తీరు పక్కన పెట్టకుంటే అది ఎంత మాత్రం సాధికారత సాధనకు ఉపయోగపడదు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లుకు తొలి ప్రాధాన్య అంశంగా గుర్తించాలి. లోక్‌సభలో తగిన బలం ఉంది కనుక ప్రధాని మోడీయే ఇందుకు చొరవ తీసుకుని మహిళా బిల్లును గట్టెక్కించి భారతీయ మహిళలకు మహిళాదినోత్సవ కానుక ఇవ్వాలి.

మహిళా సైనిక శక్తికి జోహార్

ఎన్నో పోరాటాల్లో అద్భుత ప్రదర్శనలు

సుప్రీం తీర్పుతో శాసించే స్థాయికి మహిళా కమాండర్లు

న్యూఢిల్లీ,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): లింగవివక్ష సైన్యంలోనూ ఇంతకాలం కొనసాగింది. వారికి పురుషులతో సమానంగా ర్యాంకులు, పదోన్నతులు లేకుండా పోయాయి. అయితే ఇటీవల సుప్రీం సంచలన తీర్పుతో సైన్యంలో పనిచేస్తున్న మహిళలకు కూడా గుర్తింపు దక్కింది. వారికి పురుషులతో సమానంగా జీతభత్యాలే కాదు, ప్రమోషన్లు,ర్యాంకులు ఉండాలని తేల్చి చెప్పింది. దీంతో ఇంతకాలం సైన్యంలో సెకండరీ గ్రేడ్ పౌరులుగా ఉన్న మహిళలకు న్యాయం దక్కింది. నిజానికి సైన్యంలో అత్యున్నత స్థానాల్లో ఉన్నవారు ఇప్పటికీ తమ పాత కాలపు భావాలకు గట్టిగా అంటిపెట్టుకుని ఉంటున్నారు. అందుకే సైన్యంలో మహిళలకు శాశ్వత కమిషన్, నాయకత్వ స్థానాలు పొందటం అనేది చాలా ప్రాధాన్యత కల విషయంగా మారింది. ఇప్పటికీ సైన్యంలో మహిళలకు నాయకత్వ పాత్రలను కల్పించడం లేదు.

సమర్థత కారణంగా కాకుండా జెండర్ కారణంగా పురుషాధిక్యం కొనసాగింది. నాటి భారత ప్రధాని ఇందిరాగాంధీ నేతృత్వంలో 1971 యుద్ధంలో భారతసైన్యం పోరాడింది. ఈ సైన్యానికే కులం, మతం ప్రాతిపదికలను తోసిపుచ్చిన చరిత్ర ఉంది. ఒక అధికారి కులం, మతం అనేవి అప్రాధాన్యమైనప్పుడు, వారి జెండర్ మాత్రం ఎందుకన్న ప్రశ్నతో సుప్రీం తీర్పు మహిళా సైనికులకు అండగా నిలిచింది. సైన్యంలోని మహిళలను నాయకత్వంలోకి తీసుకునే సమస్య వచ్చేసరికి ప్రతిష్ట, గౌరవం, సాహసం అనే పదాలన్నీ పక్కకు పోయాయి. సమాజంలో జరుగుతున్నట్లే సైన్యంలో కూడా సామాజిక సంస్కరణ రావాలన్న ఆకాంక్షకు సుప్రీం తీర్పు బలాన్ని చ్చింది. భారత సైన్యంలోకి 26 ఏళ్ల క్రితమే మహిళలు ప్రవేశించారు. మహిళలు మగవారికంటే తక్కువస్థాయి స్థానాల్లోనే ఉంచాలనే ఆలోచన ఉన్నవారికే సైనిక రంగంలో నాయకత్వ స్థానాల్లో మహిళలకు అవకాశం లేకుండా చేసారు. మహిళలను మంత్రులుగా,జిల్లా న్యాయమూర్తులుగా, పోలీసు అధికారులుగా గుర్తించి వారి ఆదేశాలను పాటించడాన్ని ఆమోదిస్తున్న సమయంలో సైన్యంలో మాత్రం ఇంతకాలం వివక్ష సాగింది. ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక వర్గాలన్నింటిలోనూ కొండప్రాంతాల్లోని మహిళలే అత్యంత కష్టపడేవారుగా మనం చూస్తున్నాం. అందుకే భారతీయ వాయుసేనలో మహిళలు పోరాట రంగంలో విధుల్లోకి చేరగలిగారు. అయితే సైన్యంలో అత్యున్నత స్థానాల్లో ఉన్నవారు ఇప్పటికీ తమ పాత కాలపు భావాలకు గట్టిగా అంటిపెట్టుకుని ఉంటున్నారు. ఇప్పటికీ సైన్యంలో మహిళలకు నాయకత్వ పాత్రలను కల్పించడం లేదు. ఇప్పుడు భారత సైన్యం... ఢిల్లీ హైకోర్టు, వింగ్ కమాండర్ అనుపమ జోషీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ఇచ్చిన తీర్పుకు మరింతగా కట్టుబడి ఉండాలి, ఎయిర్ ఇండియా వర్సెస్ నర్గేష్ మిర్జాసేట్ కేసులో.. ఎయిర్ ఇండియాలో మహిళా పైలట్ అటెం డెంట్ల ఉద్యోగ నిబంధనల్లో లైంగిక వివక్షను కోర్టు తోసిపుచ్చింది. సైన్యం అంతర్గత విధానాలను కెలకడానికి సంబంధించి కోర్టు అప్రమత్తత పాటించినప్పటికీ, అప్పటికే వారు తమ విధానాలను సమీక్షించుకోవడంపై దృష్టి పెట్టారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరగ బోతుండగా సుప్రీంకోర్టు ఇటీవల చరిత్రాత్మకమైన తీర్పు వెలువరించింది. మహిళల శారీరక పరిస్థితులను సాకుగా చూపి లేదా సామాజిక నియమాలను కారణాలుగా చూపి సైన్యంలో వారిపట్ల వివక్ష తగదని స్పష్టం చేసింది. పురుషులతో సమానంగా వారికి కూడా అన్ని బాధ్యతలనూ అప్పగించాలన్న తొమ్మిదేళ్ల నాటి ఢిల్లీ హైకోర్టు తీర్పును అమలు చేయడంలో అలసత్వం ఎందుకని ప్రశ్నించింది.

ఈ తీర్పు ప్రస్తుత ఎన్‌డీఏ ప్రభుత్వానికి మాత్రమే కాదు...అంతక్రితం దేశాన్ని పాలించినవారికి కూడా చెంపపెట్టు. మహిళలను కీర్తించవలసి వచ్చేసరికి మనకు ఆది పరాశక్తి గుర్తుకొస్తుంది. భద్రకాళి స్ఫురణకొస్తుంది. ఇంకా రణరంగంలో శౌర్యపరాక్రమాలను ప్రదర్శించిన మాంచాల, మల్లమ్మ, ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమ వంటి వీరనారులు గుర్తుకొస్తారు. తీరా సైన్యంలో తీసుకోవాల్సివచ్చేసరికి అన్నీ ఆవిరైపోతాయి. మహిళలకు తగిన సామర్థ్యం ఉండదని, శారీరకంగా వారు బలహీనులని అనుకుంటారు. అంతేకాదు... వారి ఆదేశాలు పాటించడానికి వారి పరిధిలో పనిచేసే పురుష సైనికులు ఇబ్బందిపడతారని అంటారు. 1950లో వచ్చిన సైనిక చట్టం సైన్యంలో పరిమితంగా మహిళల సేవలు వినియోగించుకోవచ్చునని చెప్పినా అది సాకారం కావడానికి మరో 42 ఏళు పట్టింది. 1992లో తొలిసారి సైన్యంలో మహిళలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. కానీ అదంతా కాంట్రాక్టు నియామకాలకే పరిమితమైంది. 2006నాటికి స్వల్పకాల సేవల్లో మహిళలను నియమించటం మొదలైంది. రాజ్యాంగం ప్రకారం పౌరులందరూ సమానమేనని, వారికి సమానావకాశాలు లభించి తీరాల్సిందేనని ఢిల్లీ హైకోర్టు తీర్పునిచ్చాక వైమానిక దళం దాన్ని శిరసావహించింది. కానీ నావికాదళం, సైన్యం తమ తప్పు సరిదిద్దుకోలేదు. దీనిపై వారు మళ్లీ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. మరోపక్క ఈ తీర్పును వ్యతిరేకిస్తూ కేంద్రం సుప్రీంకోర్టుకెక్కింది. తాజా తీర్పు ఢిల్లీ హైకోర్టు తీర్పునే ధ్రువీకరించింది. సమానత్వానికి పూచీపడుతున్న రాజ్యాంగంలోని 14వ అధికరణకు భిన్నంగా వ్యవహరించడం తగదని తాజా తీర్పు ప్రభుత్వానికి స్పష్టం చేసింది. పోలీసు శాఖలో పనిచేస్తున్న ఎందరో మహిళా ఐపీఎస్ అధికారులు, ఇతర మహిళా అధికారులు విధి నిర్వహణలో అద్భుతమైన శక్తిసామర్థ్యాలు ప్రదర్శిస్తున్నారు. సంక్షోభాలు, ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు సిబ్బందిని మెరుగ్గా నడిపిస్తున్నారు. ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. సైన్యంలో అది సాధ్యం కాదని చెప్పడం పురుషాధిపత్య ధోరణులను ప్రోత్సహించ డమే అవుతుంది. తాజా తీర్పు పర్యవసానంగా మహిళలు కల్నల్ స్థాయికి, అక్కడినుంచి బ్రిగేడియర్, మేజర్ వగైరా స్థాయిలకు చేరుకునే హక్కును పొందారు.

క్యాన్సర్ రోగులకు జుట్టు దానం

చెన్నై,మార్చి7 (ఆర్‌ఎన్‌ఎ): క్యాన్సర్ రోగుల పట్ల తమిళనాడుకు చెందిన ఓ ప్రయివేటు కాలేజీ విద్యార్థినులు మానవతా దృక్పథం చూపించారు. క్యాన్సర్ నిర్ధారణ అయిన వెంటనే ఆ రోగులకు జుట్టును కట్ చేస్తారు. అలాంటి రోగులకు జుట్టు దానం చేసి వారిలో ఆనందాన్ని నింపాలనే సంకల్పంతో విద్యార్థినులు ముందుకు వచ్చారు. కోయంబత్తూరులోని ఓ ప్రయివేటు కళాశాలకు చెందిన 80 మంది విద్యార్థినులు.. తమ జుట్టును క్యాన్సర్ రోగులకు దానంగా ఇచ్చారు. ఈ జుట్టుతో విగ్‌లను తయారు చేసి క్యాన్సర్ పేషెంట్లకు ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా కొంతమంది విద్యార్థినులు మాట్లాడుతూ.. క్యాన్సర్ రోగులకు ఆర్థికంగా సహాయం చేయలేము. వారు వెంట్రుకలు లేక బాధపడుతుంటారు. కాబట్టి తమ జుట్టును దానం చేసి.. వారిలో ఆనందాన్ని నింపాలనుకున్నామని చెప్పారు. క్యాన్సర్ రోగుల పట్ల మానవీయ కోణంలో ఆలోచించిన విద్యార్థినులపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

టీఎస్ ఐసెట్-2020 షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): టీఎస్ ఐసెట్-2020 షెడ్యూల్‌ను కన్వీనర్ ప్రొఫెసర్ రాజిరెడ్డి, కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ పురుషోత్తం విడుదల చేశారు. ఈ నెల 9 నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తుల సమర్పణకు తుది గడువు మార్చి 30. రూ. 500 ఫైన్‌తో మే 14 వరకు, రూ. 5 వేల ఫైన్‌తో మే 16 వరకు దరఖాస్తు సమర్పించవచ్చు. మే 20, 21 తేదీల్లో ఐసెట్-2020 పరీక్ష నిర్వహించనున్నట్లు కన్వీనర్ వెల్లడించారు. మే 14 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మే 27న ప్రాథమిక కీ విడుదల చేయనున్నారు. ఈ సారి ఐసెట్ పరీక్షకు నిమిషం నిబంధన అమలు చేయనున్నారు.

తెలంగాణలో 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కన్వీనర్ తెలిపారు.

అంతర్జాతీయంగా భారత్‌కు తగ్గుతున్న ఆదరణ

మూడు అంశాల్లో చర్యలకు ఉపక్రమించాలి

ఆర్థిక మందగమనం,సామాజిక అసమానత, కరోనాలే సమస్యలు

కేంద్రానికి మన్మోహన్ కీలక సూచనలు

న్యూఢిల్లీ,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): ప్రస్తుతం భారతదేశం ఆర్థిక మందగమనం, సామాజిక అసమానత, కరోనా (కొవిడ్-19) వైరస్ అనే మూడు ఇబ్బందులను ఎదుర్కొంటోందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం ప్రముఖ ఆంగ్ల పత్రికకు రాసిన కథనంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో జరుగుతున్న పరిణామాలపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆయన, ఇవి ఆర్థిక, ప్రజాస్వామ్య పరంగా అంతర్జాతీయంగా భారత్‌కు ఉన్న గుర్తింపును తగ్గిస్తాయని తెలిపారు. రాజకీయ వర్గాలతో సహా సమాజంలోని కొంతమంది మతపరమైన ఉద్రిక్తతలకు కారణమయ్యారని దిల్లీ అల్లర్లను ఉద్దేశించి అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించి న్యాయం జరిగేట్టు చూడటంలో శాంతిభద్రతలను కాపాడవలసిన సంస్థలు విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ విషయంలో మీడియా కూడా వైఫల్యం చెందిందని అన్నారు. దేశ సమగ్రతను దెబ్బతీసే విధంగా ఉద్రిక్తతలు దేశవ్యాప్తంగా చోటుచేసుకొంటున్నాయని, ఈ పరిస్థితులకు కారణమైన వారే వాటిని ఆపగలరని ఆయన అభిప్రాయపడ్డారు. ఉదార ప్రజాస్వామ్య పద్ధతుల వల్ల కేవలం కొద్ది సంవత్సరాల వ్యవధిలో భారత్ అంతర్జాతీయ ఆర్థికాభివృద్ధి నమూనా స్థాయి నుంచి దిగజారి పోయిందని తెలిపారు. ఆర్థికాభివృద్ధికి పునాదిలాంటి సామాజిక సామరస్యం ప్రమాదంలో ఉన్నప్పుడు పన్నురేట్ల తగ్గింపు, కార్పొరేట్ రాయితీలు, విదేశీ పెట్టుబడులు వంటివి ఎటువంటి సహాయం చేయలేవని అన్నారు. భారత్‌లో కరోనా (కొవిడ్-19) వైరస్ వ్యాపించకుండా అరికట్టేందుకు వేగంగా స్పందించి, ఇతర దేశాలనుంచి మనం అవలంబించగలిగే పద్ధతులను అధ్యయనం చేయాలని సూచించారు. మందగమనంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థపై ఇది మరింత ప్రభావం చూపకముందే చర్యలకు ఉపక్రమించాలని కోరారు.

చివరగా దేశంలో నెలకొన్న పరిరస్థితులను చక్కదిద్దేందుకు ప్రభుత్వానికి ఆయన మూడు సూచనలు చేశారు. మొదటగా మనకున్న అన్ని వనరులను ఉపయోగించి కరోనాను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. రెండోదిగా పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ను ఉపసంహరించాలి లేదా దానిలో మార్పులు చేయడం ద్వారా దేశంలో నెలకొన్న సామాజిక అస్థిరతను తగ్గించి ఐకమత్యాన్ని పెంచవచ్చన్నారు. మూడోదిగా ప్రమాదంలో ఉన్న ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు మంచి ప్రణాళికను రూపొందించాలని సూచించారు.

ఆడపిల్లలకు ప్రభుత్వ ప్రోత్సాహం పెరగాలి

క్రీడారంగాల్లో ఆర్థిక చేయూతను ఇవ్వాలి

న్యూఢిల్లీ,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): ప్రధాని మోడీ ఇచ్చిన బేటీ బచావో...బేటీ పడావో..నినాదానికి ఎందరో స్ఫూర్తిగా నిలుస్తారు. అలాంటి వారిని చూసి ప్రోత్సహిస్తే దేశంలో ఆడపిల్లపై అకృత్యాలు లేదా, అఘాయిత్యాలు జరగవు. మహిళలు స్వయం శక్తి దిశగా ఎదిగేలా పథకాలను కేంద్రం తీసుకుని రావాలి. అన్నిరంగాల్లో విజయాలు సాధిస్తున్న మహిళలు ప్రోత్సహిస్తే మరింతగా రాణించగలరు. సానియా మీర్జా, సైనా నెహ్వాల్, పివి సింధు,సాక్షి ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో మనదేశంలో తమ పిల్లలు అడపిల్లలని చూడడం లేదు. వారిని వెన్నుతట్టి ప్రోత్సహించేందుకు వెనకాడడం లేదు. ఎందరో ఆడపిల్లల తల్లిదండ్రుల తమ పిల్లలను అతి కష్టం మీద చదివిస్తున్నారు. వారికి వెన్నంటి నిలిచి ప్రోత్సహిస్తున్నారు. ఇలాంటి వారికి కేంద్రం ప్రోత్సాహకాలు ప్రకటించాలి. ఫీజులు, విద్యా రుణాలు,క్రీడాంశాల్లో రాయితీలు ఇవ్వాలి. ఇలాంటి తల్లిదండ్రులను ప్రోత్సహించేందుకు సింధు విజయాన్ని ఓ స్ఫూర్తిగా తీసుకోవాలి. అప్పుడే ప్రధాని మోడీ ఇచ్చిన బేటీపడావోకు అర్థం ఉంటుంది. సింధు ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ స్ఫూర్తి పొందిన సింధు ఇంటి పక్కన చిన్నారులతో బ్యాడ్మింటన్ ఆడడం మొదలు పెట్టింది. ఆమె ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు దగ్గర్లోని రైల్వే శిక్షకుడి వద్ద చేర్పించారు. తర్వాత మెరుగైన శిక్షణ కోసం గోపీచంద్ అకాడమిలో చేర్పించారు. ఇలా కొన్నేళ్లుగా బ్యాడ్మింటన్ తర్ఫీదుని కొనసాగిస్తున్న సింధు ఎవరెస్ట్ శిఖరం లాంటి ఒలంపిక్స్ దశకు చేరుకుంది. ఒకవైపు ఆటల్లో.. మరోవైపు చదువులో రాణించడ మంటే కత్తిమీద సామే అయినా సింధు రెండింట్లోనూ సత్తా చాటింది. ఒలింపిక్స్‌లో కాంస్యం, ఎన్నో సూపర్ సిరీస్‌లు, మరెన్నో గ్రాండ్ ప్రీ టైటిళ్లు సొంతం చేసుకున్న సైనా నెహ్వాల్ భారత బ్యాడ్మింటన్ స్టార్. ప్రపంచ ఛాంపియన్ షిప్ కోసం సైనా పోరాడుతున్న రోజుల్లో రాకెట్‌లా దూసుకొచ్చిన సింధు... ఆ ఘనతను పోటీ పడ్డ తొలిసారే కైవసం చేసుకుంది. ఈ ప్రత్యేకతతో ఒక్కసారిగా భారత బ్యాడ్మింటన్‌కు పర్యాయపదంగా మారిన సైనా సరసన చేరింది. మొత్తంగా భారత బ్యాడ్మింటన్ చరిత్రలో సింధు రికార్డు సృష్టించింది. ఆడింది.. ప్రపంచ నెంబర్ వన్ క్రీడాకారిణి, కఠిన ప్రత్యర్థి కరోలినా మారిన్ (స్పెయిన్)తో బంగారు పతకం కోసం తన శక్తికి మించి పోరాడింది. క్రీడల్లో ఆడపిల్లలు రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించే వాతావరణం ఉందని సింధు తల్లిదండ్రులు నిరూపించారు. ఆడపిల్లలయినా ఇద్దరు కూతుళ్లను వారు క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. ప్రభుత్వ సహకరాం కూడా తోడయితే మరింతమంది రాణించగలరు.

మార్కెట్లను వీడని కరోనా భయాలు

భారీగా పతనమయిన దేశీయ మార్కెట్లు

మళ్లీ భారీగా పెరిగిన బంగారం ధరలు

ముంబై,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): వారంతంలోనూ దేశీయ మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. గత శుక్రవారం లాగానే ఈ వారం కూడా భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. కరోనా వైరస్ వేగంగా విజృభిస్తుండటంతో శని, ఆదివారాల్లో ఏ భారీ పరిణామాలు జరిగినా.. సోమవారం ప్రారంభ ట్రేడింగ్‌లో సంపద కోల్పోవాల్సి వస్తుందనే భయంతో మదుపరులు భారీగా విక్రయాలకు పాల్పడుతున్నారు. ఫలితంగా ట్రేడింగ్ ప్రారంభంలోనే 5 లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరైపోయింది. ఒక దశలో సెన్సెక్స్ 14వందల పాయింట్లు పతనమైంది. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 893 పాయింట్ల నష్టంతో.. 37,576 పాయింట్ల వద్ద ముగించింది. నిఫ్టీ 289 పాయింట్లు పతనమై 10,979 పాయింట్ల వద్ద ముగించింది. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగ షేర్లు భారీగా పతనం అయ్యాయి. డాలర్‌తో రూపాయ విలువ 74కు చేరింది. కరోనా దెబ్బకు ప్రపంచ ఆర్థిక సంక్షోభం రానుందనే భయం ఇన్వెస్టర్ల సెంటిమెంట్ ను దెబ్బతీసిందని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా.. బజాజ్ ఆటో, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్

షేర్లు లాభాల్లో ముగియగా? స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఓఎన్జీసీ, హెచ్డీఎఫ్సీ లిమిటెడ్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. కరోనా స్టాక్ మార్కెట్లను కంగారు పెడుతోంది. కరోనా ఎఫెక్ట్ తో పసిడి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. శుక్రవారం ఒకేసారి రూ. 900 పెరగడంతో బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరాయి. పదిగ్రాముల బంగారం రూ. 44468కి చేరి.. ఎంసీఎక్స్‌లో అల్‌టైమ్ హై గరిష్టాన్ని నమోదు చేసింది. త్వరలోనే తులం బంగారం రూ. 50వేల మార్కును క్రాస్‌చేస్తుందని అంటున్నారు మార్కెట్ విశ్లేషకులు. బలహీనమైన రూపాయి, డాలరు క్షీణత, బంగారం ధరల పరుగుకు ఊతమిస్తున్నాయంటున్నారు.

టోక్యో ఒలంపిక్స్ లక్ష్యంగా సాధన

సింధు పరిశ్రమ ఫలించేలా కసరత్తు

హైదరాబాద్,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు అద్భుతం చేసి స్వర్ణం సాధించి చూపించింది. స్విట్జర్లాండ్‌లోని బాసెల్ వేదికగా జరిగిన ప్రపంచ చాంపియన్‌షిప్‌లో జగజ్జేతగా అవతరించింది, భారత బ్యాడ్మింటన్‌లో సరికొత్త చరిత్రకు నాంది పలికింది. దేశం గర్వించేలా చేసింది. వరుసగా మూడోసారి ప్రపంచ చాంపియన్‌షిప్‌లో తుదిపోరుకు చేరిన ఈ తెలుగుతేజం, తన పసిడి కల సాకారం చేసుకుని, అందరినీ స్వర్ణ సంబరంలో ముంచెత్తింది. ఇతర క్రీడాకారులకు ఇప్పుడు ఆమె స్ఫూర్తి. కఠోర శ్రమతో విజయాలు సాధించవచ్చని నిరూపించింది. ఆటలో.. ఫిట్‌నెస్‌లో మిగతా క్రీడాకారిణులకు అందనంత ఎత్తుకు చేరుకున్న సింధు ఒక్కరోజులో ఈ స్థాయికి చేరుకోలేదు! కఠోర శ్రమ.. అంకితభావం..

పట్టుదలే సింధును సమున్నత స్థానంలో నిలబెట్టాయి. సింధు సాధించిన తాజా పతకం వెనుక పెద్ద ప్రణాళికే ఉంది. ఒకప్పుడు భారత బ్యాడ్మింటన్ అనగానే అందరికీ గుర్తొచ్చేది ప్రకాశ్ పదుకొన్, పుల్లెల గోపీచంద్. ఆ తర్వాత వీరి వారసత్వాన్ని అందిపుచ్చుకొని సైనా నెహ్వాల్ అంతర్జాతీయ స్థాయిలో అనేక టైటిళ్లు గెలిచి భారత్ స్థాయిని మరో మెట్టు పైకి తీసుకెళ్లింది. సింధు మరింత విజృంభిస్తూ ప్రపంచ బ్యాడ్మింటన్‌లో భారత్‌ను అత్యున్నత స్థాయిలో నిలిపింది. అంతర్జాతీయస్థాయిలో వీరందరి ప్రదర్శన చూస్తుంటే, భారత బ్యాడ్మింటన్ నుంచి టోక్యో ఒలింపిక్స్‌లో కచ్చితంగా మరిన్ని పతకాలు ఆశించ వచ్చునని అనిపిస్తున్నది. 2016లో రియో ఒలింపిక్స్‌లో రజతంతో పూర్తిగా సింధు జీవితం పూర్తిగా మారిపోయింది. కోహ్లి, ధోని, సచిన్ తర్వాత దేశంలో అత్యధికంగా ఆర్జన కలిగిన క్రికెటేతర క్రీడాకారిణిగా రికార్డు.. పేరుకు పేరు.. డబ్బుకు డబ్బు. సెలెబ్రిటీగా.. స్టార్‌గా విస్తృత ప్రచారం. 21 ఏళ్లకే క్రీడాకారిణి జీవితం ఇంతలా మారిపోతే కాస్తోకూస్తో ఏకాగ్రత చెదరడం సహజం! ఏకాగ్రత పక్కదారి పట్టి.. ఆట గాడితప్పడం సాధారణం! ఐతే వీటన్నింటికీ సింధు అతీతం. ఒలింపిక్స్‌లో సింధు రజతం గెలిచి మూడేళ్లయింది. ఇప్పటికీ ఆమె ఏకాగ్రత చెక్కు చెదరలేదు. పైగా పట్టుదల మరింత పెరిగింది. మధ్యలో మరెన్నో మేటి విజయాలు సాధించిన ఆమె.. ప్రతి షట్లర్ కోరుకున్నట్లే తాను కూడా ప్రపంచ ఛాంపియన్ అవ్వాలన్న కసితో సాధనను రెట్టింపు చేసింది. అందరిలా గోపీచంద్ అకాడమీలో సాధన చేస్తూనే.. ఫిట్‌నెస్ కోసం ప్రత్యేకంగా శిక్షణ తీసుకుంది. ప్రతిరోజు 60 కిమీ ప్రయాణిస్తూ.. 2 గంటల పాటు ఫిట్‌నెస్‌పై దృష్టిసారించింది సింధు. 2017 ఫైనల్లో నొజొమి ఒకుహర (జపాన్)తో 110 నిమిషాల పాటు హోరాహోరీగా తలపడానికి అదే కారణం. 2017 నుంచి క్రమం తప్పకుండా సాధన.. ఫిట్‌నెస్ కొనసాగిస్తున్న సింధు తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్ కోసం ప్రత్యేకంగా సిద్ధమైంది. ఫిట్‌నెస్‌పై 45 రోజుల పాటు తీవ్రంగా కష్టపడింది. ఎంత శ్రమించినా అలసిపోని తత్వం సింధుకు మరింత కలిసొచ్చింది. తండ్రి రమణ, తల్లి విజయ ఇద్దరూ క్రీడాకారులే కావడంతో సింధుకు సహజసిద్ధమైన సామర్థ్యం అబ్బింది. వేగంగా కుదురుకోవడం ఆమెలోని ప్రత్యేకత. అత్యంత తీవ్రతతో కసరత్తులు చేసినా.. వేగంగా పరుగెత్తినా కేవలం 30 సెకన్లలోనే సింధు హృదయ స్పందన రేటు సాధారణానికి వస్తుంది. ఈ ప్రత్యేక లక్షణమే సింధును బ్యాడ్మింటన్ బాహుబలిగా మార్చేసింది. తిరుగులేని ఫిట్‌నెస్‌తో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు వెళ్లిన సింధుకు అక్కడ ఎదురే లేకుండా పోయింది. ప్రస్తుత ప్రపంచ బ్యాడ్మింటన్‌లో అత్యుత్తమ ఫిట్‌నెస్ కలిగిన సింధుకు 2020 టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించడం కష్టమేమీ కాకపోవచ్చు.

పసుపు రైతుల ఆందోళనలను పట్టించుకోరా?

గిట్టుబాటు ధరల కోసం పసుపు రైతు పోరు

నిజామాబాద్,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): నిజామాబాద్ పసుపు మార్కెట్‌పై వ్యవహారం ఎలా తేలకపోవడం, పసుపు బోర్డుకు బదులు స్పైసెస్ బోర్డు ప్రకటించినా అది తేలకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నిజామాబాద్ జిల్లాతోపాటు జగిత్యాల, నిర్మల్ జిల్లాల నుంచి వేల పసుపు బస్తాలను తీసుకొస్తున్న రైతుల సమస్యలను పట్టించుకునే వారే లేకుండా పోయారు. మద్దతు ధర, ఇతర సమస్యలు తీర్చేవారే కరువయ్యారు. పసుపు రైతులను ఏళ్ల తరబడి ఎన్నికలకు అస్త్రంగా వాడుకొని లబ్ది పొందిన నేతలు పసుపు ధరపై పట్టించుకోవడం లేదు. దీంతో ఇటీవల మద్దతు ధర కోసం జగిత్యాలలో పసుపు రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. నిజామాబాద్ మార్కెట్ లో పసుపు ధర రోజురోజుకూ తగ్గుతోంది. ఏళ్ల తరబడి సాగుచేస్తున్న రైతులకు ఈ యేడు వచ్చినంత తక్కువగా ఏ సంవత్సరం రాలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పసుపు కొనుగోళ్లపై దృష్టి సారించకపోవడం వల్ల ధర పెరగలేదు. జాతీయ, అంతర్జాతీయ ప రిస్థితుల నేపథ్యంలో వ్యాపారులు ఒడిదొడు కులను, పాత స్టాకును దృష్టిలో పెట్టుకొని కొ నుగోలు చేస్తున్నారు. గత సంవత్సరం కంటే తక్కువ ధరకు పసుపు కొనుగోలు చేస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. క్వింటాలు రూ.4300 నుంచి రూ.4500 మధ్య అమ్ముకొంటున్నారు. భారీగా పసుపు వచ్చిన ధర మాత్రం మారడంలేదు. క్వింటాలుకు రూ.4 వేల నుంచి రూ.5వేల మధ్యనే ధర నిర్ణయిస్తున్నారు. పసుపునకు మద్దతు ధర కల్పిస్తాం అని ఏళ్ల తరబడి వాగ్దానాలు చేస్తున్నా ధరలు మాత్రం రావడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో అక్కడి ప్రభుత్వం క్వింటాలుకు రూ.6850 నిర్ణయించిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం ధర నిర్ణయిస్తే తమకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు. ఈ ఆయిదేళ్లలో పసుపు ధర భారీగా తగ్గింది. కూలీలు, ధరలు, ఎరువులు, ఇతర రసాయనాల ధరలు పెరిగాయి. రైతులకు మ్యాచింగ్ గ్రాంట్‌లాగా నిధులను విడుదల చేసి పసుపు రైతులకు ఇవ్వాలని కోరుతున్నారు.

దొంగపట్టాలతో పేదలకు బురిడీ

విచారణకు ఆదేశించినా బయటపడని పేర్లు

నిజామాబాద్,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు గూడు కల్పించేందుకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో కూడా డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు అంతంత మాత్రంగానే కొనసాగుతున్నాయి. బాన్సువాడ నియోజకవర్గంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆరు వేల డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు మంజూరు చేశారు. ఇప్పటికే దాదాపు మూడు వేల ఇళ్లు పూర్తి కాగా.. మరో మూడు వేల ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.

బాన్సువాడ పట్టణ కేంద్రంలో సుమారు రెండువేల డబుల్ బెడ్ రూం ఇళ్లను ని ర్మించారు. కానీ కొంతమంది అక్రమార్కులు అమాయకులను ఆసరా చేసుకొని.. వారి నుంచి డబ్బును వసూలు చేసి నకిలీ పట్ట లను తయారు చేసి వారికి అందజేశారు.

ఈ విషయం తెలియక అమాయక పేదలు పట్టాలను తీసుకుని డబుల్ బెడ్ రూంను కేటాయించాలంటూ అధికారుల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. అధికారులు మాత్రం రెవెన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు కాలేదని, ఆ పట్టాలు దొంగ పట్టాలంటూ తేల్చి చెప్పా రు. దీంతో నకిలీ పట్టాలు పొందిన పేద ప్రజలు లబోదిబోమంటున్నారు.మరోవైపు డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరిట దొంగ పట్టాలు సృష్టించిన సూత్రధారులెవరో ఇప్పటికీ తెలియలేదు. నకిలీ పట్టాల విషయం స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి వెళ్లింది. పూర్తి వి చారణ జరిపి నకిలీ పట్టాల సృష్టి కర్తలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆర్డీవో రాజేశ్వర్‌కు ఆదేశించారు. పక్కదారిన పేద ప్రజలకు పక్కాగా డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలనే సదుద్దేశంతో కష్టపడుతుంటే కొంతమంది అక్రమార్కులు మాత్రం ఇలాంటి చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. ఎవరిని వదిలి పెట్టేది లేదని, ఎంతటి వారినైనా శిక్షించాలని అధికారులకు స్పీకర్ ఆదేశించారు. అమాయకులను నమ్మి మోసపోవడంతో అసలైన అర్హులకు డబుల్ ఇకు మం జూరు కాకపోవడంతో పేద ప్రజలు లబోదిబోమంటున్నారు. అసలైన సూత్రధారులను పట్టుకుని విచా రిస్తే తప్ప దొంగ పట్టాల బాగోతం బయట పడే వీలు లేదు.

స్థానిక ఎన్నికలకు బ్యాలెట్ బాక్సుల కొరత

విశాఖపట్నం,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ):స్థానిక ఎన్నికల నిర్వహణలో బ్యాలెట్ బాక్సులు కీలకం. జిల్లాలో ప్రాదేశిక, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సరిపడ బ్యాలెట్ బాక్సులు లేవు. మరో ఐదు వేల బ్యాలెట్ బాక్సులు అవసరమని అధికారులు గుర్తించారు. ఒక ఎన్నిక తరువాత మరో ఎన్నిక జరిపితే బాక్సుల కొరత ఉ 0డదు. కానీ ఈసారి పరిషత్‌లు, పంచాయతీలకు దాదాపు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తుండడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. అదనంగా కావాల్సిన బాక్సులను తెలంగాణ రాష్ట్రం నుంచి బాక్సులు తెప్పించే ఆలోచన ఉందని చెబుతున్నారు. జిల్లాలో 39 జడ్పీటీసీ, 656 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 2,077 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. రెండు వారాల వ్యవధిలోనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముందుగా జరిగే ప్రాదేశిక స్థానాల ఫలితాల ప్రభావం తరువాత జరిగే పంచాయతీ ఎన్నికలపై పడుతుంది. అందువల్ల పంచాయతీ ఎన్నికల పోలింగ్ ముగిసిన తరువాతే ప్రాదేశిక స్థానాల ఓట్ల లెక్కింపు ఉంటుందని భావిస్తున్నారు.

బాలాలయంలోనే ముగిసిన బ్రహ్మోత్సవాలు

యాదాద్రి,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): ఈ యేడు కూడా నారసింహుడి బ్రహ్మోత్సవాలు బాలాలయంలోనే ముగిసాయి. కొత్తగా ఆలయ నిర్మాణం సాగుతుండడంతో ప్రధాన ఆలయంలో ఉత్సవాలకు అవకాశం లేకుండా పోయింది. నిర్మాణ పనులు చివరిదశకు చేరుకున్నా..రాతికట్టడ పనులు కావడంతో ఒకింత ఆలస్యం అవుతోంది. కనీసం వచ్చే ఏడాది బ్రహ్మోత్సవాల నాటికి ఆలయ నిర్మాణం పూర్తి అయి..మూలవిరాట్ స్వామి భక్తులకు దర్శనం ఇవ్వాలని కోరుకుంటున్నారు.

అద్భుతంగా.. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా సకలసదుపాయాల సముదాయాలు.. గుహరూపంలో దర్శనానికి వెళ్లే మార్గం.. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన బస్సు టెర్మినల్ ఏర్పాట్లకు యాదాద్రి ఆలయ అభివృద్ధి ప్రాధికార సంస్థ (యాడా) సరికొత్త ప్రణాళిక రూపొందిస్తోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలతో ఆనంద్‌సాయి

సిఎం కెసిఆర్ ఆదేశాలతో ఊపందుకున్న పనులు

నేతృత్వంలో నమూనాల మేరకు ఆలయ నిర్మాణం శరవేగంగా సాగుతోంది. యాదాద్రి సన్నిధిలో అధునాతనంగా ఆరు అంతస్తులతో కూడిన మూడు సముదాయాలు ఆవిష్కృతం కానున్నాయని.. విష్ణు పుష్కరిణిని అభివృద్ధి చేయడంతోపాటు అన్నప్రసాదం అందించే సముదాయం, డార్మిటరీ, విశ్రాంతి ప్రాంగణాలు నిర్మించనున్నట్లు 'యాడా' ఆర్కిటెక్ట్ ఆనంద్‌సాయి తెలిపారు. ఈ మేరకు ఆలయ అభివృద్ధి ప్రణాళికపై కెసిఆర్ మార్గదర్శకాల మేరకు ముందుకు సాగుతున్నారు. ప్రధాన ఆలయం.. దర్శన వరుసల సముదాయం మధ్య గుహలాగా దారిని నిర్మిస్తారు. స్వయంభువుల దర్శనానికి వెళ్లాలంటే ఆ గుహ నుంచి వెళ్లాల్సిందే. నరసింహుడి 32 రూపాలను ఆ మార్గంలో పొందుపరిచే ప్రణాళిక సిద్ధమవుతోంది. దర్శన వరుసల్లో ఎస్కలేటర్లు ఏర్పాటు చేస్తారు. పిల్లలు, వృద్ధులే కాకుండా భక్తులు ఎవరికైనా ఆ సదుపాయం సమకూరనుంది. ఫిబ్రవరిలో లక్ష మంది భక్తులు వచ్చినా స్వామి వారి దర్శనం సులభంగా కల్పించే తీరుతో ప్రత్యేక సముదాయం నిర్మాణం.

బస్సు టెర్మినల్ నుంచి క్యూకాంప్లెక్స్‌కు చేరే భక్తులకు తగు వసతులు. దైవదర్శనానికి వెళ్లే భక్తులకు అందులోనే పూజ, ప్రత్యేక దర్శనాల టికెట్లు విక్రయించే కౌంటర్లు ఉ ంటాయి. ఒక్కో కాంప్లెక్స్‌లో ఆరు వేల మంది భక్తులు కూర్చోవచ్చు. భక్తిభావం కల్పించే ప్రత్యక్ష ప్రసారాలు కొనసాగుతాయి. ఎప్పటికప్పుడు దర్శన సమాచారం అందిస్తారు.

అధునాతన వసతులన్నీ కల్పించి అంతర్జాతీయ విమానాశ్రయం తరహాలో బస్సు టెర్మినల్ భక్తుల కోసం నిర్మితం కానుంది. ఆ సముదాయములోనూ విశ్రాంతి గదులు, దుకాణాలు ఇతర వసతులు ఉంటాయి. ఆ సముదాయం కిందే భక్తుల వాహనాల పార్కింగ్‌కు సెల్లార్లు నిర్మిస్తారు. ఐదు అంతస్థులతో ఏర్పాటయ్యే సెల్లార్‌లో మూడు వేల కార్లను పార్కింగ్ చేయొచ్చు.దివ్యదర్శనం చేసుకున్న భక్తులకు అన్నప్రసాదాన్ని ఉచితంగా అందజేసేందుకు ఇంకో సముదాయంలో ప్రత్యేక వసతి కల్పించనున్నారు. పిల్లల ఆటస్థలం, ముఖ్యులకు దర్శన మార్గాలు, వృద్ధుల సేదకు విశ్రాంతి ప్రాంగణాలు ఏర్పాటవుతాయి. వ్రతాలు జరిపేందుకు విశాలమైన మండపాలు, దీపారాధన ప్రాంగణాలు, విశ్రాంతి, దుకాణాల ప్రాంగణాలను నిర్మిస్తారు. వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణకు అనుగుణంగా సముదాయాల నిర్మాణం చేపట్టాలన్న సూచనలతో నమూనాలు త్వరలోనే తుదిరూపు దాల్చనున్నాయి.

తెలంగాణలో ప్రజాస్వామ్యం ఉందా?

విపక్షం లేకుండా చేసిన తీరు దారుణం

తెలంగాణలో సమస్యలపై చిత్తశుద్ధి ఏదీ

కొన్ని ప్రాంతాల అభివృద్ధి చెందితే చాలా

శాసనసభలో మండిపడ్డ కోమటిరెడ్డి రాజగోపాల్

ఎదురుదాడితో తిప్పికొట్టిన ఎర్రబెల్లి

హైదరాబాద్,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): తెలంగాణ అసెంబ్లీలో మంత్రి ఎర్రబెల్లి, కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ మధ్య మాటల యుద్ధం నెలకొంది. గవర్నర్ ప్రసంగంలో అన్నీ అబద్దాలే చెప్పించారని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. అధికారం చేతిలో ఉంది కదా అని గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని అన్నారు. తెలంగాణలో అసలు ప్రజాస్వామ్యం ఉందా? అని ప్రశ్నించారు. డబ్బుతో భ్రష్టు రాజకీయాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షం అన్నది లేకుండా చేశారని అన్నారు. 100 మంది ఉన్నారని టీఆర్‌ఎస్ సభ్యులు విర్రవీగొద్దని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వా స్పత్రుల పరిస్థితి దయనీయంగా ఉందని, గవర్నమెంట్ స్కూళ్లలో మౌలిక సదుపా యాలే లేవని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణకు ముఖ్యమంత్రా? ఒక ప్రాంతానికి ముఖ్యమంత్రా? అని కోమటిరెడ్డి నిలదీశారు. కాళేశ్వరంపై పెట్టిన శ్రద్ధ... పాలమూరు-రంగారెడ్డిపై ఎందుకు లేదని ప్రశ్నించారు. సమస్యలు చెప్పుకుం దామంటే...మంత్రులు సెక్రటేరియట్‌లో ఉ ండరన్నారు. కాగా రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి ఎర్రబెల్లి అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఏ ప్రాంతానికైనా వెళ్దాం...కోమటిరెడ్డిని ఉ రికిచ్చి కొడతారని హెచ్చరించారు. అయితే తెలంగాణ ద్రోహులను పార్టీలోకి తీసుకుంటే ఇలాగే ఉంటుందని విమర్శించిన కోమటిరెడ్డి తెలంగాణ ఉద్యమంలో ఎర్రబెల్లి పాత్ర ఎక్కడిదని ప్రశ్నించారు. తెలుగుదేశం నుంచి వచ్చిన ఎర్రబెల్లి ఎక్కువగా మాట్లాడుతు న్నారని కోమటిరెడ్డి అన్నారు. కాళేశ్వరం పూర్తి కావడంతో రైతులు ఆనందంగా ఉన్నారని ఎర్రబెల్లి అన్నారు. రైతులు ఆనందంగా ఉ న్నారని అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యావాదం తెలిపే తీర్మానంపై చర్చ సంద ర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రభుత్వంపై చేసిన ఆరోపణలపై సభలో వాగ్వాదం జరిగింది. రాజగోపాల్‌రెడ్డి, మంత్రి దయాకర్‌రావు మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగింది. రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రజాస్వామ్యం ఉందా? ప్రశ్నించే గొంతు లేకుండా చేశారు. రాష్ట్రంలో వేరే పార్టీ ఉండొద్దా? డబ్బు రాజకీయం చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి ప్రజలు వెళ్లే పరిస్థితి లేదు. ప్రభుత్వ ఆసుపత్రులన్నీ నిర్వీర్యం అయ్యాయి. కార్పొరేట్ ఆసుపత్రులు ప్రజలను దోచుకుంటున్నాయి. పేదల రక్తం తాగుతున్నాయి. పాఠశాలల్లో వసతులు ఉ న్నాయా? తెలంగాణ వచ్చి ఆరేళ్లు అవుతోంది ఎప్పటికి సమస్యలు పరిష్కరి స్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు మంచిదే.. పాలమూరు ఎత్తిపోతల పథకం పరిస్థితి ఏంటి. ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాజెక్టుల గురించి పట్టించుకోవడం లేదు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఎన్ని కట్టారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల హామీని నెరవేర్చలేక పోతున్నామని ప్రజలకు క్షమాపణ చెప్పండి. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల అభివృద్ధి చెందితే రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందినట్లేనా? ఎన్నికల సందర్భంగా ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీ ఏమైంది? తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామకాలని ప్రచారం చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయని నిలదీసారు. ఉపాధి పేరుతో కంపెనీలు ఏర్పాటు చేస్తున్నారు.. కానీ అందులో ఉద్యోగాలు మాత్రం స్థాని కులకు దక్కడంలేదు. తెలంగాణ వచ్చి ఆరేళు గడిచినా దీనిపై ఎలాంటి చట్టం చేయలేదు. ఇంటింటికీ నల్లా ఇస్తామన్నారు... ఎక్కడా ఇవ్వలేదు. మంత్రులు నాతో పాటు వస్తే నల్లా ఎక్కడెక్కడ ఇవ్వలేదో చూపిస్తా. నాణ్యమైన విద్యుత్ 12 గంటలు చాలని రైతులు కోరుకుంటున్నారు. 24 గంటల విద్యుత్ ఇవ్వడం వల్ల చిన్న రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ అమలు చేసింది కాంగ్రెస్ కాదా? అని ప్రశ్ని ంచారు. ప్రతిపక్ష సభ్యుడు మాట్లాడుతున్న ప్పుడు అధికారపార్టీ నేతలు అడ్డుతగలడంపై అసహనం వ్యక్తం చేశారు. రాజగోపాల్‌రెడ్డి వాఖ్యలపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే రాష్ట్రంలో రైతాంగం సుభిక్షంగా ఉన్నారని వివరించారు. రాజగోపాల్‌రెడ్డి గ్రామాల్లోకి వెళ్తే రైతులు దాడి చేసే పరిస్థితి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్ల గురించి మాట్లాడే హక్కు రాజగోపాల్‌రెడ్డికి లేదని, అభివృద్ధి విషయంలో నల్గొండ, సూర్యాపేట, కోదాడ ఎక్కడికైనా వెళ్దామని సవాల్ విసి రారు. అంతకుముందు మంత్రి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజగోపాల్‌రెడ్డి ప్రజాస్వా మ్యాన్ని కించపర్చేలా మాట్లాడుతు న్నారని, స్థానిక సంస్థలు, సహకార ఎన్నికల్లో ప్రజలు తెరాసను గెలిపించారని గుర్తు చేశారు

మహిళల పట్ల మారని దృక్పథం

లైంగిక దాడులను కఠినంగా అణచివేయాలి

మృగాళ్లకు కఠిన శిక్షలతోనే మార్పు సాధ్యం

న్యూఢిల్లీ,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఎన్ని జరుపుకుంటున్నా సమాజంలో మార్పు రావడం లేదు. చిన్నపిల్లలపైనా పశు ప్రవృత్తితో వ్యవహరిస్తున్నారు. దారుణ హత్యలు మానభంగాలు మహిళా లోకాన్ని అవమాన పరిచేలా ఉన్నాయి. భారతీయ సంస్కృతికి మచ్చతెచ్చేలా ఉన్నాయి. భారత దేశంలో మహిళలపై లైంగికదాడులు వెలుగు చూస్తున్న తీరు మన సంస్కృతిని దెబ్బతీసేదిగా, మహిళల పట్ల మనకున్న గౌరవాన్ని అంతర్జాతీయంగా తక్కువ చేసేదిగా ఉంటోందని మేధావులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవలి కాలంలో లైంగిక దాడులు ఎక్కువ కావడం సమాజానికి మంచిది కాదన్నారు. మృగాళ్లుగా మారుతున్న కొందరి అసభ్య ప్రవర్తనలు మనం తలదించుకునేలా చేస్తోంది. మహిళల అభివృద్ధిని అంగీకరిం చలేని పురుషాధిక్య భావజాలం ఉన్నవారూ ఇంకా అనేకమంది ఈ సమాజంలో ఉ న్నారు. వారు ఏ కాంలో అయినా ఉంటూనే ఉంటారు. మిత్రులతో బయటకు వెళ్ళేవారు, ఆధునిక దుస్తులు వేసుకునే వారు దిగజారిపోయిన వారనీ, వారిని వేధించడంలో తప్పులేదనే భావన ఇటీవల పెరిగిపోతున్నది. స్త్రీల పట్ల ఆరాధన భావం తల్లి భావం అన్నవి చిన్నప్పటి నుంచి చదువుకుంటే తప్ప రావు. మన ఇంట్లో అలాంటి భావన ఉండేలా తల్లిదండ్రులు పిల్లలకు బోధించాలి. చదువుకన్నా ముఖ్యం సంస్కృతి అన్నది తెలిపాలి. ఇవన్నీ మృగ్యం కావడం వల్లనే, కుటుంబ వ్యవస్థ నశించడం వల్లనే మనుషులు మృగాలుగా మారుతున్నారు. మానవ సంబధాలు మరచిపోయి పశుప్రవృత్తికి లోనవుతున్నారు. ఇదో రకమైన జబ్బుగా గుర్తించాలి. ఇలాంటి వారికి కఠిన శిక్షలు అమలు చేస్తూ పోతుంటే తప్ప సమాజంలో పరివర్తన అన్నది రాదు. సమాజంలో పరివర్తన కోసం ప్రయత్నాలు సాగాలి. నిర్భయ చట్టం కోరలు లేదన్న విషయం తెలుస్తోంది. ఆడవాళ్లపై చేయివేస్తే చేయి తెగుద్ది అన్నరీతిలో చట్టాలు ఉ ండాలి. అలాగే మన వేషభాషలు, సినిమాలు, సీరియళ్లు స్త్రీని కించపరిచేవిగా ఉండకుండా చూసుకోవాలి. కఠిన చట్టాలు ఉన్నాయన్న భయం కలగాలి. కొన్ని మాత్రమే మనకు తెలుస్తున్న సంఘటనలు. తెలియనివి, బయటకు రానివి ఎన్నో ఉ న్నాయి. వీటన్నిటికి కారణం సంస్కారం లేకపోవడం. మన చదువుల్లో చిన్నతనం నుంచే స్త్రీ పట్ల సంస్కారం, గౌరవం, ఆరాధ,ప్రేమ అన్నభావనలు లేకుండా చేయడం వల్ల ఇలాంటి పెడధోరణులు మన సమాజాంలో పెరిగాయి. వీటి గురించి పట్టించుకోకపోవడం వల్ల సమాజం పెడదోవ పడుతోంది. దీనికి కూడా మన విద్యావ్యవస్థ కారణమని చెప్పకతప్పదు. వేషభాషల గురించి మాట్లాడితే తప్పుపడుతున్న మహిళా సంఘాలు పర్యవసానాలను గమనించడం లేదు. మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో సమభాగం కోసం కృషి చేస్తున్నారు. చదువుకోవడం, ఉద్యోగాలు చేయడం మాదిరిగానే అన్ని వేడుకలకూ హాజరవుతున్నారు. అయితే కాలానుగుణంగా మారని కొందరి ఆలోచనలు, సంస్కృతి వల్ల ఇలాంటి పెడధోరణులు వస్తున్నాయి. ఒంటరిగా వెళుతున్న యువతులపై దుండగులువెంట పడి అకృత్యానికి పాల్పడుతున్న ఘటనలు కూడా చూస్తున్నాం. దుండగులు నిస్సంకోచంగా యువతులపై దాడులకు పాల్పడిన తీరును తీవ్రంగా పరిగణించవలసిందే. నీచంగా ప్రవర్తించడం అన్నది పశు ప్రవృత్తికాక మరోటి కాదు. వారికి భయమన్నది లేకుండా పోవడం మరో కారణం. మహిళలపై అకృత్యాల దృశ్యాలను సంచలనాత్మకంగా అదేపనిగా ప్రసారం చేయడం కూడా మంచి పద్ధతి కాదు. మహిళలపై నేరాలు దేశమంతా సాగుతున్నాయి. ఈ నేరాలకు మూల కారణాలు ఏమిటనే విశ్లేషణాత్మక చర్చ సాగించి, దానికి విరుగుడు కనిపెట్టాలి. మహిళలపై దాడులను యథేచ్ఛగా కొనసాగిస్తూ, వారి హక్కులను కాలరాస్తూ, మహిళా సాధికారత సాధిస్తామనడం సరికాదు. భారతీయ సమాజం విలువలు కాపాడేలా మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వారికి రాజకీయంగా హక్కుల కల్పనకు పోరాడాలి.

ప్రత్యేక స్పోర్ట్స్ పాలసీ కావాలి

అప్పుడే క్రీడాకారులకు అవకాశాలు

హైదరాబాద్,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): ఓట్ల కోసం పథకాలు కాకుండా క్రీడాకారులను ప్రోత్సహించేలా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలి. అందుకు క్రీడా పాలసీని ప్రకటించాలి. మెరికల్లాంటి క్రీడాకారులను తయారు చేసేందుకు ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం కనీసం ఇప్పటి నుంచయినా ప్రయత్నించాలి. బాల్యంలోనే క్రీడాంశాలపై మక్కువ కల్పించి ప్రత్యేక స్పోర్ట్స్ స్కూళ్లను తెలవాలి. అందుకు ఎంత ఖర్చయినా వెరవకుండా ముందుకు సాగాలి. ఇవాళ ఇంట్లో ప్రతి మగపిల్లాడికి బ్యాట్ పట్టడం తప్ప మరో క్రీడ తెలియకుండా పోతోంది. క్రికెట్ మాత్రమే కాదు.. బ్యాడ్మింటన్ సహా అనేక ఆటలు ఉ న్నా యన్న సంగతి ముందుగా తెలియ చెప్పాలి. మన ఒకప్పుడు హాకీ క్రికెట్ కంటే మిన్నగా అభిమానుల ఆదరణకు నోచుకుంది కానీ.. తర్వాత భారత జట్టు ప్రదర్శన లాగే దానికున్న ఆదరణా పడిపోయింది. అది మన జాతీయ క్రీడ అయినా దానిని పక్కన పెట్టేశాం. హాకీతో పాటు మిగతా ఆటలన్నీ కూడా ఉన్నా వాటిని ఆదరించుకోవడం లేదు. నిరాదరణ కారణంగానే కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, తదితర క్రీడలన్నీ కనుమరుగవుతున్నాయి. ప్రైవేట్ ప్రోత్సాహంతో సింధులాంటి వాళ్లు షటిల్ బ్యాడ్మింటన్ పట్టల మక్కువ పెంచుకోవడంతో ఇప్పుడు దీనికి ఆదరణ పెరగగలదు. గత కొన్నేళ్లలో బ్యాడ్మింటన్ అంచెలంచెలుగా ఎదిగి, ఆదరణ పెంచుకుని.. ఇప్పుడు దేశంలో లక్షల మంది ఆ ఆట ఆడేందుకు ముందుకొచ్చేలా.. కోట్ల మంది కీలక మ్యాచ్‌లను వీక్షించేలా చేయగలిగింది. ఇందులో పుల్లెల గోపీచంద్ పాత్ర అత్యంత కీలకం. బ్యాడ్మింటన్ బంగారు భవిష్యత్తుకు గట్టి పునాది వేశాడు గోపీచంద్. దశాబ్దం కిందట అతను నెలకొల్పిన అకాడమీ ఇప్పుడిప్పుడే వేళ్లూను కుంటోంది. సైనా రూపంలో ప్రపంచ స్థాయి క్రీడాకారిణిని తీర్చిదిద్ది.. దేశంలో బ్యాడ్మింటన్ ముఖచిత్రాన్నే మార్చేసిన ఘనత గోపీచంద్‌ది. ద్రోణాచార్య లాగా తర్ఫీదు ఇచ్చి మెరికల్లాంటి షటిలర్లను తయారు చేస్తున్నాడు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో బ్యాడ్మింటన్ గొప్ప పురోగతి సాధించింది. ఇప్పటికే ఆడేందుకు, చూసేందుకు మంచి ప్రత్యామ్నాయంగా మారిన బ్యాడ్మింటన్‌పై ఆసక్తి రెట్టింపవుతుందనడంలో సందేహం లేదు. అయితే ఈ స్ఫూర్తి కొనసాగాలంటే, మరిన్ని పతకాలు రావాలంటే ప్రభుత్వాల క్రీడా విధానాంలో మార్పుల రావాలి. కోచ్‌లను,క్రీడాకారులను ప్రోత్సహించాలి. అందుకే చైనా తరహాలో భారత్ ప్రభుత్వం కూడా క్రీడలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చే విధంగా తయారవ్వాలి. సింధు మ్యాచ్‌లను చూసినప్పుడు కలిగిన అనుభూతి ఇప్పుడు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి నింపుతుందనడంలో సందేహం లేదు. భారత బ్యాడ్మింటన్ రంగాన సరికొత్త చరిత్ర సృష్టించిందనే చెప్పాలి.

రైతుంబధుకు రూ. 333.29 కోట్లు విడుదల

హైదరాబాద్,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): తెలంగాణ రైతంగానికి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రైతులకు పంట పెట్టుబడి సహాయం అందించే రైతు బంధు పథకానికి రూ. 333.29 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు నిధులు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రోజు ఉత్తర్వులు జారీ చేసింది. 2019-20 బ్జడెట్ కేటాయింపుల మేరకు ఈ నిధులు కేటాయింపులు జరిపినట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న వేళ ప్రభుత్వం తక్షణం నిధుల విడుదలకు ఆదేశించడం విశేషం.

రజకులను ఎస్సీలో చేర్చాల్సిందే

న్యాయం కోసం ఆయా వర్గాలు ఎదురు చూపు

హైదరాబాద్,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): తెలంగాణ ఉద్యమ సమయంలో రజకులను ఎస్సీలలోకి, కాయితీ లంబాడీలు, వాల్మీకి బోయలు, వడ్డెరలను ఎస్టీలలోకి చేరుస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఇప్పుడా హామీ ఏమయ్యిందని ఆయా వర్గాల నేతలు ప్రశ్నిస్తున్నారు. ముస్లింల రిజర్వేషన్ల నేపథ్యంలో తమ సంగతేంటని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో 6 శాతంఉన్న ఎస్టీ రిజర్వేషన్లను 12శాతానికి పెంచుతామని కూడా అధికారికంగా ప్రకటించింది. అయితే ప్రస్తుతం ఈ విషయం గురించి పెద్దగా మాట్లాడటం లేదు. తమ సామాజిక స్థితిని మార్చుకోవాలని రజకులు, వాల్మీకి బోయలు, కాయితీ లంబాడీలు, వడ్డెరలు దశాబ్దాల కాలంగా చేస్తున్న పోరాటాల గురించి పెదవి విప్పడంలేదు. సమాజంలో నిజంగా అణగారిన వర్గాల వారిని ఆదుకోవడమే ప్రభుత్వ ఉద్దేశం అయితే ఈ వర్గాలు కోరుతున్న విధంగా వారిని ఎస్సీ, ఎస్టీ జాబితాల్లోకి చేర్చడంపై కూడా అసెంబ్లీలో చర్చించాలని కోరుతున్నారు. అందరి ఆమోదంతో ఈ వర్గాల గురించి కూడా ఒక నిర్ణయానికి రావాలి. అలాగే టీఆర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగులకు 3 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కూడా హామీ ఇచ్చింది. కానీ ఈ విషయంగా ఇప్పటివరకు ఎవరూ మాట్లాడటం లేదు. సచార్ కమిటీ నివేదిక ప్రభుత్వానికి ఎప్పుడో అందినా గడిచిన మూడేళ్ల కాలంలో దానిని పట్టించుకోకుండా బుట్టదాఖలు చేశారని కొందరు వాదిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తర్వాత ఇప్పుడు రిజర్వేషన్ల గురించి హడావిడి చేస్తున్నారు. ఇది కేవలం రాజకీయ లబ్ధి పొందాలన్న పథకంతోనే తప్ప సమాజంలో అణగారిన ఆ వర్గాల వారికి మేలు చేయాలన్న ఉద్దేశంతో కాదన్నది వారి అభిప్రాయం. వాస్తవానికి తమిళనాడులో ముస్లింలకు 3.5 శాతం రిజర్వేషన్లు మాత్రమే ఇస్తున్నారు. అలాగే అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం లాంటి రాష్ట్రాలలో లో 80 శాతం రిజర్వేషన్లు ఉన్నాయన్నది ప్రభుత్వవాదన. అయితే ఆయా రాష్ట్రాలలో అత్యధికంగా గిరిజనులే ఉంటున్న కారణంగా రాజ్యాంగంలో ఇచ్చిన వెసులుబాటు మేరకు వారికి ఆ రిజర్వేషన్లు ఇవ్వడం జరిగింది. ఇవి కాదనగలమా అని అంటున్నారు. వెనకబాటుకు, సామాజిక వివక్షకు గురయిన అనేక వర్గాలకు కూడా న్యాయం చేయాలని కోరుతున్నారు.

విజయవంతమైన పట్టణ ప్రగతి

స్పష్టమైన మార్పు గోచరిస్తోంది

ఇకముందు ప్రణాళిక మేరకు ముందుకు సాగాలి

గుర్తించిన సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరించాలి

పట్టణ ప్రగతిపై సమీక్షించిన మంత్రి కెటిఆర్

హైదరాబాద్,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): పట్టణాల మార్పే లక్ష్యంగా చేపట్టిన పట్టణ ప్రగతి విజయవంతమైందని మంత్రి కేటీఆర్ అన్నారు. పట్టణాల్లో గుణాత్మకమైన మార్పునకు పట్టణ ప్రగతి తొలి అడుగుగా భావిస్తున్నట్లు వెల్లడించారు. పదిరోజుల కార్యక్రమం ద్వారా పట్టణాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోందన్నారు. పట్టణ ప్రగతిపై ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో మంత్రి కేటీఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లాల అదనపు కలెక్టర్లు, పలు విభాగాల అధిపతులు, పురపాలక శాఖ ముఖ్య అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... దశాబ్దాల కాలంగా పేరుకుపోయిన అనేక దీర్ఘకాలిక సమస్యలు గుర్తించినట్లు వెల్లడించారు. నూతన పురపాలక చట్టంపై అవగాహన పెంచడంలో పట్టణ ప్రగతి విజయవంతమైంది. పట్టణప్రగతిలో పాల్గొన్న ప్రతి ఒక్క ఉద్యోగికి ధన్యవాదాలు. గుర్తించిన సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరించాలి. పట్టణాలను ఆదర్శ పట్టణాలుగా మర్చేందుకు దీర్ఘకాలిక ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. పట్టణాలను అదర్శ పట్టణాలుగా మార్చేందుకు దీర్ఘకాలిక ప్రణాళిక సిద్దం చేయాలని అడిషనల్ కలెక్టర్లను ఆదేశించారు. పల్లె ప్రగతి స్ఫూర్తితో పట్టణాల్లో మార్పే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పట్టణ ప్రగతి విజయవంతమైంది. ఫిబ్రవరి 24 నుంచి మార్చి 4 వరకు జరిగిన పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని పట్టణాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పట్టణ ప్రగతి కార్యక్రమం కోసం పని చేసిన ప్రతి ఒక్క ఉద్యోగికి, వివిధ శాఖల ఉ ద్యోగులకు పురపాలక శాఖ తరపున మంత్రి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా నగరాల్లో పేరుకుపోయిన.. దీర్ఘకాలిక సమస్యలను గుర్తించామన్నారు. పారిశుద్ధ్యం వంటి సమస్యలను ప్రగతి కార్యక్రమంలో భాగంగా పరిష్కరించామని అన్నారు. అయితే, గుర్తించిన సమస్యలను భవిష్యత్తులో ప్రణాళికబద్దంగా పరిష్కరించేందుకు పనిచేయాలని అధికారులను మంత్రి అదేశించారు. ప్రస్తుతం పట్టణాల్లో గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం వార్డ్ కమిటీలతోపాటు పట్టణ ప్రజలను భాగస్వాములను చేస్తూ, వారిని నిరంతరం చైతన్య పరుస్తూ చేస్తూ ముందుకు పోవాలని సూచించారు.

రాష్ట్రంలోని పట్టణాల మార్పే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన తొలి దశ పట్టణ ప్రగతి విజయవంతం అయిందన్నారు మంత్రి కేటీఆర్. పదిరోజుల పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలంతా కలిసి ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు ప్రయత్నం చేశారని కొనియాడారు. పట్టణాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడంలో ప్రగతి కార్యక్రమం తొలి అడుగుగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ 10 రోజుల కార్యక్రమం ద్వారా పట్టణాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని? ఒక మంచి మార్పుకు బీజం పడిందన్నారు. పురప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన నూతన మున్సిపల్ చట్టం పైన ప్రజల్లో అవగాహన పెంచడంలో పట్టణ ప్రగతి విజయం సాధించిందని మంత్రి తెలిపారు.పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన వార్డు పారిశుద్ధ్య ప్రణాళిక, పట్టణ/నగర పారిశుద్ధ్య ప్రణాళిక, పట్టణ వాటర్ ఆడిట్, పట్టణ హరిత ప్రణాళిక వంటి కార్యక్రమాలపైన ప్రధాన దృష్టి సారించాలన్నారు. ప్రస్తుత మున్సిపాలిటీలో ఉన్న మౌళిక వసతులు, పౌర సౌకర్యాలపైన ఒక సంపూర్ణ నివేదికతో పాటు.. అయా మున్సిపాలిటీలను అదర్శ పట్టణాలుగా తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపైన ఒక రోడ్ మ్యాప్ రూపొందించుకుని, ఆ దిశగా పనిచేయాలని సూచించారు. ఇందులో భాగంగా మోడల్ మార్కెట్లు, పార్కులు, డంపుయార్డులు, పబ్లిక్ టాయ్ లెట్స్, స్ట్రీట్ వెండింగ్ జోన్లు, నర్సరీలు, శ్మశాన వాటికలు, అర్బన్ లంగ్ స్పేసేస్, ఒపెన్ జిమ్స్ మొదలైన సౌకర్యాలను ఖచ్చితంగా ఉండేలా చూడాలన్నారు. ఇందుకోసం రానున్న నాలుగు సంవత్సరాల్లో దశల వారీగా పూర్తి చేసేందుకు వీలున్న అంశాలను ముందే నిర్ధేశిరచుకోవాలన్నారు. ఏ పట్టణమైనా ఒకే రోజు అదర్శపట్టణంగా మారదని, ఆ దిశగా నిరంతరం అభివృద్ధి కొనసాగించాలని మంత్రి తెలిపారు. ప్రతి అడిషనల్ కలెక్టర్‌కు తన పరిధిలో ఉన్న అన్ని పురపాలక పట్టణాల గురించి పూర్తి అవగాహన ఉండాలన్నారు. మరోసారి పురపాలికలపైన సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్న మంత్రి ఆ సమావేశం నాటికి పూర్తిస్ధాయి ప్రణాళికలతో సిద్దంగా ఉండాలని సూచించారు.

తుఫ్రాన్ పేట అక్రమాలపై లోతుగా విచారణ

-ఫిర్యాదులపై రాచకొండ పోలీసుల నజర్

హైదరాబాద్,మార్చి7(ఆర్‌ఎన్‌ఎ): రియల్ మోసాలకు తుఫ్రాన్‌పేట అడ్డాగా మారింది. తుఫ్రాన్‌పేటలో ఎక్కడ లేని విధంగా రియల్ మోసాలు ఒక్కొటిగా వెలుగు చూస్తున్నాయి. రోజుకొ భూ భాగోతం బయట పడుతోంది. ఈ గ్రామంలో దాదాపు 800ఎకరాల్లో వెంచర్లు చేశారు. రైతుల చేతిలో కేవలం 400ఎకరాల భూమి మాత్రమే మిగిలి ఉంది. హైదరాబాద్ సరిహద్దుల్లో ఉన్న ఈ ప్రాంతంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారం కొన్ని దశాబ్దాల నుంచి జోరుగా సాగుతోంది. హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారిపై ఉండడంతో, బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ ప్రాంతంలో వెంచర్లు ఏర్పాటు చేసినా, అన్నీ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటయినవే. అయితే సులువుగా డబ్బు సంపాదించాలనే అత్యాశతో అక్రమ దందాకు తెర లేపారు. ముతాగా ఏర్పడ్డ స్థానిక నాయకులు రియల్‌ఎస్టేట్ రంగంలోకి ప్రవేశించారు. గతంలో పాత వెంచర్లలోని డ్యాకుమెంట్లలో ఫొటోలు లేకపోవడంతో, దీనిని ఆసరాగా చేసుకొని అక్రమ దందాకు తెరలేపారు. పాత డ్యాకుమెంట్లలోని పేర్ల ఆధారంగా నకిలీ డ్యాకుమెంట్లు సృష్టించి, ప్లాట్లను విక్రయించడం, అమ్మిన వ్యక్తికి మళ్లీ డబ్బుల ఆశ చూపి, రెండోసారి ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకుంటూ తక్కువ ధరకు కొనుగోలు చేస్తారు.

అక్రమ దందాలో అన్ని పార్టీల నాయకులు కలిసిపోయి అక్రమ రియల్ వ్యాపారం కొనసాగిస్తున్నారు. దాన్ని తమకు నచ్చిన రీతిలో విక్రయించుకుంటారు. ఈ దందాలో గ్రామానికి చెందిన అందరూ మద్దతుగా నిలుస్తారు. ఈ దందా కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతోంది. గత నెల 26న నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, రూ.2కోట్ల విలువైన సర్వేనెంబరు 100, 102ల్లో 1,600గజాల భూమిని విక్రయించిన కేసులో ఆరుగురు రియల్ వ్యాపారులను, డాక్యుమెంటు రైటర్‌ను అరెస్టుచేసి జైలుకు తరలించారు. శివప్రియనగర్‌లో 40 ఎకరాల భూమి డబుల్ రిజిస్ట్రేషన్ జరగడంతో వందలాది మంది ప్లాట్ల బాధితులు ఆందోళనకు దిగారు. ఈ భూవివాదం కోర్టులో విచారణలో ఉంది. ఇలా అనేక కేసులు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఎవరైనా ఈ దందా గురించి ప్రశ్నిస్తే వ్యాపారులు బెదిరింపులకు పాల్పడు తున్నారు. స్థానిక రెవెన్యూ పోలీసు, రిజిస్ట్రేషన్‌శాఖ అండదండలతో ఈ దందా కొనసాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి పోలీసులు ఉక్కుపాదం మోపితే మరిన్ని అక్రమాలు వె లుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. తూప్రాన్‌పేటలో ఇటీవల ఎక్కువగా ఈ అక్రమ రియల్ ఎస్టేట్ దందా కొనసాగు తున్నాట్టు ఫిర్యాదులు అందుతున్నాయి. రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్ ఆదేశాల మేరకు అక్రమ వ్యాపారలపై ఉక్కుపాదం మోపడంతో అసలు నిజాలు వెలుగు చూశాయి.

సిఎం ప్రసంగాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ సభ్యులు

ఒకరోజు అసెంబ్లీ నుంచి ఆరుగురు సభ్యుల సస్పెన్షన్

కాంగ్రెస్ సభ్యుల తీరుపై మండిపడ్డ సిఎం కెసిఆర్

హైదరాబాద్,మార్చి7(ఆర్ఎన్ఎ): తెలంగాణ అసెంబ్లీ నుంచి కాంగ్రెస్ సభ్యులు సస్పెన్షన్‌కు గురయ్యారు. ఒక రోజు పాటు సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. సస్పెండ్ అయిన వారిలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనసూయ, జయప్రకాశ్ రెడ్డి, పోడెం వీరయ్య ఉన్నారు. గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతుండగా.. కేసీఆర్ ప్రసంగాన్ని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అడ్డుకున్నారు. కోమటిరెడ్డి తీరుపై కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సభ్యుల ఆందోళన నేపథ్యంలో స్పీకర్ సస్పెండ్ చేశారు.

స్పెండ్ అయిన సభ్యులు సభ నుంచి బయటకు వెళ్లకపోవడంతో మార్షల్స్ సాయంతో వారిని బయటకు పంపించారు. శుక్రవారం అసెంబ్లీ ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ప్రసంగించారు. ఆ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సభలో చర్చ చేపట్టారు. ఈ చర్చలో పాల్గొన్న కాంగ్రెస్ సభ్యులు పదే పదే సభా కార్యక్రమాలకు ఆటంకం కలిగించారు. సీఎం కేసీఆర్ మాట్లాడుతుండగా కూడా కాంగ్రెస్ సభ్యులు ఇలాగే అడ్డుకున్నారు. అటు స్పీకర్, ఇటు సీఎం కేసీఆర్ ఎంత చెప్పిన వినకపోవడంతో ఆ సభ్యులను సస్పెండ్ చేయాలని కోరుతూ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని ఆమోదించిన స్పీకర్ పోచారం ఆరుగురు కాంగ్రెస్ సభ్యులు మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనసూయ, తూర్పు జయప్రకాష్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పోడెం వీరయ్యను సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. సస్పెండ్ అనంతరం కాంగ్రెస్ సభ్యులు సభ నుంచి వెళ్లకపోవడంతో మార్షల్స్ సహాయంతో వారిని బయటకు పంపించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై సీఎం కేసీఆర్ ఫైర్ అయ్యారు. సభలో ఇష్టమొచ్చినట్లు అరవడం సరికాదన్నారు. సభకు ఆటంకం కలిగించే చర్యలను సహించమని హెచ్చరించారు. సభలో ఎవరు అరాచకం చేస్తున్నారో స్పష్టంగా కనబడుతుందన్నారు. అసెంబ్లీకి ఒక పద్ధతి ఉంటుంది.. దాని ప్రకారం నడుచుకోవాల్సిన బాధ్యత సభ్యులందరిపై ఉందన్నారు. సభలో ఇష్టమొచ్చినట్లు అరిచి, అరాచకం సృష్టిస్తే కుదరదు అని సీఎం తేల్చిచెప్పారు. ఏదో ఒక విధంగా బయటకు వెళ్లాలనేది కాంగ్రెస్ సభ్యుల గొడవ.. అందుకే అరుస్తున్నారని సీఎం పేర్కొన్నారు. సభకు ఆటంకం కలిగించిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డికి సీఎం సూచించారు. దీంతో ఆరుగురు సభ్యులను సభ నుంచి ఒక రోజు పాటు సస్పెండ్ చేశారు.

పూజాసామాగ్రి అమ్మే దుకాణంలో చోరీ

సిసి పుటేజ్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు

హైదరాబాద్,మార్చి7(ఆర్ఎన్ఎ): పూజాసామగ్రి అమ్ము దుకాణంలో చోరీ జరిగింది. ప్రతి బుధవారం కొబ్బరికాయలు, పూజా సామగ్రి కొనుగోలు చేసి ఇక్కడి దుకాణంలో నిల్వ ఉంచుతారు. ఇది గమనించిన దొంగలు గంటపాటు రెక్కీ నిర్వహించి 8 బస్తాల్లో నిల్వ ఉంచిన కొబ్బరికాయలను పూజా సామగ్రిని బయటకు తీసి ఆటో మాట్లాడుకుని ఇతర ప్రాంతాలకు యథేచ్ఛగా తరలిస్తుండడం ఇక్కడ ఏర్పాటుచేసిన సీసీ టీవీ పుటేజీల్లో నిక్షిప్తమై కనిపిస్తున్నాయి. బాధితులు శంకర్‌బాయ్, పుణ్యవతిలు తెల్లవారిలేచి దుకాణానికి వచ్చి చూసే సరికే ఖాళీగా కనిపించింది. దీంతో లబోదిబోమంటూ ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ దుకాణాల వెనుకనే ఉన్న ఓ టెంట్‌హౌస్ ముందు ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల్లో చోరీ చేస్తున్న తీరు పూర్తిగా కనిపిస్తోంది. దీని ఆధారంగా విచారణ ప్రారంభించిన క్రైమ్ పోలీసులు నిందితులు ఎక్కడ నుంచి వచ్చారు....చోరీ చేసిన సామగ్రిని ఎక్కడకు తరలించారనే కోణంలో విచారిస్తూ ఆలయం నుంచి ఫతేనగర్ బ్రిడ్జి వరకు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పుటేజీని సైతం పరిశీలించే పనిలో నిమగ్నమయ్యారు. ఆలయం పరిసరాల్లో కేవలం బుధవారం రాత్రి చోరీలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ప్రతి వ్యాపారి వారానికి సరిపోయే సామగ్రిని ఇదే రోజు కొనుగోలు చేసి షాపుల్లో నిల్వ ఉంచుతారు. ఇది గమనించిన దొంగలు రాత్రివేళ యథేచ్ఛగా తిరుగుతూ చోరీలకు పాల్పడడం జరుగుతుండడంతో వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బ్యాంక్ వ్యవహారాలను ఆర్‌బిఐ పర్యవేక్షిస్తోంది

యెస్ బ్యాంక్ డిపాజిటర్లకు రక్షణ

వారికి హామీగా ఉంటామన్న నిర్మల

న్యూఢిల్లీ,మార్చి7(ఆర్ఎన్ఎ): ఎస్ బ్యాంక్ డిపాజిట్‌దారుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సంక్షోభంలో కూరుకుపోయిన యస్ బ్యాంక్ పునర్వ్యవస్థీకరణ ప్రణాళిక త్వరలోనే అమల్లోకి వస్తుందని ఆర్బీఐ హామీ ఇచ్చిందని, ఈ బ్యాంక్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఎస్‌బీఐ అంగీకరించిందని సీతారామన్ స్పష్టం చేశారు. తీవ్ర ఇబ్బందుల్లో కూరుకుపోయిన అనిల్ అంబానీ గ్రూప్, ఎస్సెల్, డీహెచ్ఎఫ్ఎల్, ఐఎల్ఎఫ్ఎస్, వొడాఫోన్ వంటి కంపెనీలకు యస్ బ్యాంక్ భారీ రుణాలిచ్చిందని మంత్రి పేర్కొన్నారు. యస్ బ్యాంక్‌లో ఇంతటి భారీ స్థాయిలో సమస్యలకు దారితీసిన పరిస్థితులు, బాధ్యులెవరనే దానిపై ఆర్బీఐ నిగ్గుతేల్చాలని, వారిపై సత్వర చర్యలు చేపట్టేందుకు కేంద్ర బ్యాంక్ యస్ బ్యాంక్ పరిస్థితులను తక్షణం మదింపు చేయాలని ఆమె పేర్కొన్నారు. యస్ బ్యాంకు ఆస్తులు, అప్పులు..ఉద్యోగులు వారి వేతనాలపై సంక్షోభ ప్రభావం ఉండబోదని మంత్రి భరోసా ఇచ్చారు. కనీసం ఏడాది వరకూ ఎలాంటి ఇబ్బందులూ ఉండవని అన్నారు. ఎస్ బ్యాంక్ లో ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతీ ఖాతాదారుడి డబ్బు సురక్షితంగా ఉంటుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తెలిపారు. ఎస్ బ్యాంక్‌కు చెందిన షేర్లు భారీగా పతనం కావడంతో ఖాతాదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్ బ్యాంక్ పునర్నిర్మాణ చర్యలను వేగవంతం చేసింది. ఎస్ బ్యాంక్ వ్యవహారంపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ మీడియాతో మాట్లాడారు. మొత్తం వ్యవహారాన్ని ప్రభుత్వం ఆర్బీఐ ద్వారా పర్యవేక్షిస్తుందని, 2017 నుంచి ఎస్ బ్యాంక్ లావాదేవీలను ఆర్బీఐ సమీక్షిస్తోందని, 2019లో ఆ బ్యాంకుకు ఆర్బీఐ కోటి రూపాయల జరిమానా విధించిందని, ఎస్ బ్యాంకులో ఎస్బీఐ పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉందని, ఈ అంశంపై ఆర్బీఐ గవర్నర్‌తో తాను మాట్లాడానని చెప్పారు. సత్వర పరిష్కారం దిశగా ఆర్బీఐ కృషి చేస్తోందని నిర్మల భరోసా ఇచ్చారు. ఎస్ బ్యాంకు ఖాతాదారులు 50 వేల రూపాయలు నగదు ఉపసంహరణ చేసుకునే వెసులుబాటు కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఎస్ బ్యాంకు సంక్షోభం గురించి 30 రోజుల్లో నివేదిక ఇస్తామని ఆర్ బీఐ చీఫ్ శక్తికాంత దాస్ తెలిపారు. దేశవ్యాప్తంగా ఎస్ బ్యాంక్ ఏటీఎంల ముందు భారీ క్యూలైన్లు ఉన్నాయి. ఎస్ బ్యాంక్‌కు చెందిన షేర్లు భారీగా పతనం కావడంతో డెబిట్, క్రెడిట్ కార్డులు పని చేయడంలేదు, ఎస్ బ్యాంక్‌కు సంబంధం ఉన్న అన్ని యాప్స్‌ను నిలిపేశారు. గత రాత్రి నుంచి ఫోన్ పే యాప్ పని చేయడం లేదు, ఎస్ బ్యాంక్ స్వైపింగ్ మెషీన్స్ కూడా పని చేయకపోవడంతో కష్టమర్లు ఆందోళనకు గురవుతున్నారు.

గోమూత్రం తాగితే కరోనా వైరస్ దూరం

-బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు

డెహ్రాడూన్,మార్చి7(ఆర్ఎన్ఎ): ఆవు పేడతో కరోనా వైరస్ వ్యాధిని నయం చేయవచ్చని ఇటీవల అసోం రాష్ట్ర బీజేపీ శాసనసభ్యురాలు చేసిన వ్యాఖ్యలు మరవకముందే ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని మరో బీజేపీ ఎమ్మెల్యే గోమూత్రం కరోనా వైరస్‌ను చంపుతుందని వ్యాఖ్యానించి సంచలనం రేపారు.

గోమూత్రం కరోనా వైరస్‌ను చంపుతుందని హరిద్వార్‌లోని లక్సార్ ప్రాంతానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే సంజయ్ గుప్తా చెప్పారు. ఆవు మూత్రంలో యాంటీ వైరస్ లక్షణాలున్నాయని, గోమూత్రాన్ని తాగితే కరోనా వైరస్ ను నివారిస్తుందని నమ్మకం గుప్తా చెప్పారు. హిందూమతాచారం ప్రకారం యజ్ఞం చేస్తే గాలిలోని కరోనా వైరస్ చంపడానికి సహాయపడుతుందని గుప్తా పేర్కొన్నారు.

ఆవుపేడతో ఇల్లు అలికితే ఎలాంటి వైరస్ ఇంట్లోకి రాదని, ఆవుపేడ క్రిమిసంహారక మందు అని నిరూపితమైందని చెప్పారు. కాగా ఉత్తరాఖండ్ కు 437 మంది ప్రజలు విదేశాల నుంచి వచ్చారని, వీరిలో 319 మందిని ముందుజాగ్రత్త చర్యగా ఆసుపత్రిలో చేర్పించామని ఉత్తరాఖండ్ మంత్రి చెప్పారు.

ఉత్తరాఖండ్ పోలీసు విభాగంలో కరోనా వైరస్ వ్యాపించకుండా నియంత్రించేందుకు ముందుజాగ్రత్త చర్యగా బయోమెట్రిక్ వ్యవస్థను నిలిపివేశామని మంత్రి చెప్పారు. కరోనావైరస్ గురించి వదంతులను వ్యాప్తి చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని డెహ్రాడూన్ కలెక్టరు హెచ్చరించారు.

అసెంబ్లీలో కాంగ్రెస్ తీరు దారుణం

-మండిపడ్డ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

హైదరాబాద్,మార్చి7(ఆర్ఎన్ఎ): అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరు శోచనీయం అని టీఆర్ఎస్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు విమర్శలు గుప్పించారు. శనివారం అసెంబ్లీ ఆవరణలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రతిపక్షాలు పనిలేని పక్షాలుగా తయారయ్యాయని దుయ్యబట్టారు. ప్రతి ఎన్నికల్లో ప్రజలు ఓడిస్తున్నప్పటికీ కాంగ్రెస్ నేతలకు కనువిప్పు కావడం లేదన్నారు. ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి విమర్శలు చేయడంలో అర్థం లేదన్నారు. అచ్చంపేటకు కాంగ్రెస్ పార్టీ నేతలు వస్తామంటే సాదరంగా ఆహ్వానిస్తున్నానని చెప్పారు. అక్కడ అభివృద్ధి చాలా గొప్పగా ఉందన్నారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఆలస్యం కావడానికి కాంగ్రెస్ పార్టీనే కారణం అని గువ్వల ఆరోపించారు. అసెంబ్లీలో ఒక నిర్మాణాత్మకమైన చర్చకు తావివ్వాలని ప్రతిపక్షాలను ఆయన కోరారు.

తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభలు వాయిదా

ప్రకటన విడుదల చేసిన అల్లం నారాయణ

హైదరాబాద్,మార్చి7(ఆర్ఎన్ఎ): తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర మహాసభలను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఆ సంఘ నాయకులు ప్రకటించారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ ఓ ప్రకటన విడుదల చేశారు. కరోనా వైరస్ ఆందోళన నేపథ్యంలో ఈ నెల 8 ఆదివారం ఎన్టీఆర్ స్టేడియంలో తలపెట్టిన యూనియన్ రాష్ట్ర మహాసభలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా పరేషాన్ చేస్తున్న కరోన వైరస్ గత మూడు రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా హైదరాబాద్ కు సైతం వ్యాపించడంతో ఇక్కడ కొంత ఆందోళనకర పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ తోపాటు పోలీస్ అధికారులు, హైకోర్టు సూచనలు, లాంటి విషయాలను పరిగణలోకి తీసుకోవడమే కాకుండా జర్నలిస్టులుగా ఈ సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తులుగా ఈ నిర్ణయం తీసుకోక తప్పని అనివార్య స్థితి అని వివరించారు. ప్రస్తుతం ఉన్న వాతావరణం కొంత తేలిక పడగానే వీలైనంత త్వరగా కుదిరితే మార్చి నెలాఖరులోగా మహా సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అప్పటివరకు జిల్లాల బాధ్యులు మన సంఘ కార్యకలాపాల విషయంలో అదే ఊపును కొనసాగించాలని, ప్రధానంగా ఆన్ లైన్ సభ్యత్వం నూటికి నూరుశాతం మీ మీ జిల్లాల్లో ఈ లోపు పూర్తి చేసుకునే విషయమై ప్రత్యేక చొరవ చూపాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ కార్యాచరణ రూపొందించు కునేందుకు 8న రాష్ట్ర కమిటీ కార్యవర్గం సమావేశం అవుతున్నట్లు వెల్లడించారు.

డిఎంకె నేత అన్బజగన్ మృతి

సంతాపం ప్రకటించిన స్టాలిన్

చెన్నై,మార్చి7(ఆర్ఎన్ఎ): డీఎంకే సీనియర్ నేత, ఆ పార్టీ జనరల్ సెక్రటరీ కె.అన్బజగన్(97) కన్నుమూశారు. వయసృరీత్యా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఫిబ్రవరి 24వ తేదీ నుంచి చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఆయన భౌతిక కాయాన్ని చెన్నైలోని కిజ్పాక్కంలో గల నివాసానికి తరలించారు. అన్బజగన్‌కు ఇద్దరు కుమార్తెలు, ఓ కొడుకు ఉన్నారు. ద్రవిడ ఉద్యమంలో బలమైన నాయకుల్లో ఒకరిగా పేరుగాంచిన అన్బజగన్ తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో 9 సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలుపొందారు. అన్బజగన్ మృతి పట్ల డీఎంకే పార్టీ అధ్యక్షుడు ఎం.కె.స్టాలిన్ తీవ్ర సంతాపం ప్రకటించారు. వారం రోజులను సంతాప దినాలుగా ప్రకటించారు. ఈ వారం రోజులు పార్టీ జెండా సగం వరకే అవనతం చేయనున్నారు. ఆయన కరుణానిధి, అన్నాదురైలకు సన్నిహిత నేతగా ఎదిగారు.

అర్ధరాత్రి బోల్తాపడిన ఆటో-నలుగురు దుర్మరణం

వనపర్తి,మార్చి7(ఆర్ఎన్ఎ): వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం దగ్గర శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. వ్యాన్, ఆటో పరస్పరం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో 16 మంది తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. 19 మందితో వెళ్తున్న ఆటో ప్రమాదవశాత్తు బోల్తాపడింది. బాధితుల్లో 11 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వీరిలో తీవ్రగాయాలైనవారిని మెరుగైన చికిత్స కోసం మహబూబ్‌నగర్, హైదరాబాద్‌కు తరలించారు. ఎర్రవెల్లి నుంచి పెబ్బేరుకు వస్తుండగా ఆటో అదుపుతప్పి రహదారి కిందకి దూసుకెళ్లింది. మృతులు, గాయపడినవారు పెబ్బేరువాసులుగా సమాచారం.

సీబీఆర్ఈ రియాల్టీ బైట్స్: ఫ్లెక్సిబుల్ స్పేస్ 10.8 మిలియన్ స్క్వేర్ ఫీట్ గరిష్ట స్థాయిని 2019లో నమోదు, 26% వార్షిక వృద్ధిని నమోదు

న్యూఢిల్లీ, మార్చి 7: భారతదేశపు ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ సంస్థ సిబిఆర్ఇ సౌత్ ఆసియా ప్రైవేట్ లిమిటెడ్ 'ఇండియా ఫ్లెక్సిబుల్ స్పేస్ డైజెస్ట్ ?2019' పేరుతో తన తాజా నివేదిక ఫలితాలను ఇవాళ ప్రకటించింది. సాంకేతిక పరిజ్ఞానం, పెరిగిన ఆక్యుపెన్సీ రేట్లు మరియు పెరుగుతున్న పెట్టుబడులతో 2019 సంవత్సరం సౌకర్యవంతమైన లీజింగ్ కార్యకలాపాలలో మంచి ఫలితాలను నమోదు చేసింది. సీబీఆర్ఈ నివేదిక ప్రకారం 2019లో సౌకర్యవంతమైన టేక్ అప్ స్థలం 10.8 ఎమ్ఎస్ఎఫ్‌క్యూని తాకింది. ఇక మార్కెట్ల విషయానికి వస్తే.. బెంగళూరు మరియు హైదరాబాద్ భారతదేశంలో సౌకర్యవంతమైన స్థలం విషయంలో సగం ఈ రెండు నగరాల్లోనే ఉన్నాయి.

సౌకర్యవంతమైన స్పేస్ మార్కెట్‌లో మొత్తం స్టాక్ 2018 లో 19 మిలియన్ చదరపు అడుగుల ఉంటే అది ఇప్పుడు చారిత్రాత్మకంగా 60% పెరిగింది. అంటే 2019 లో 30 మిలియన్ చదరపు అడుగులుగా నమోదు అయ్యింది. సౌకర్యవంతమైన స్పేస్ స్టాక్ ప్రధానంగా బెంగళూరులో ఆధిపత్యం చెలాయించింది. ఆ తర్వాతి స్థానాల్లో న్యూఢిల్లీ-ఎన్సీఆర్ మరియు ముంబయి ఉన్నాయి. ఇక సౌకర్యవంతమైన స్పేస్ లీజింగ్ 2019 లో హైబ్రిడ్ స్పేస్‌లు మరియు మేనేజ్డ్ స్పేస్ (77%), తరువాత సహోద్యోగులు మరియు వ్యాపార కేంద్రాలు (23%) డామినేట్ చేశాయని సిబిఆర్ఇ నివేదిక హైలైట్ చేసింది. ఈ సందర్భంగా సీబీఆర్ఈ నివేదిక ఫలితాలపై ఛైర్మన్ అండ్ సీఈఓ, ఇండియా, సౌత్ ఈస్ట్ ఆసియా, మిడిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా శ్రీ అన్షుమన్ మేగజైన్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. నేటి డైనమిక్ అండ్ టెక్నాలజీ ఆధారిత వ్యాపార వాతావరణంలో కార్పొరేట్‌లు సంస్థలు వివిధ కార్యాలయ పరిష్కారాలను అన్వేషించడం ప్రారంభించాయి. క్యాపెక్స్ తగ్గింపు మరియు ఈ రంగంలో వారి ఆర్ఈ పోర్ట్‌ఫోలియో చురుకుదనం పెరిగింది. ఈ రంగం మొత్తం పనితీరును బట్టి, 2020 చివరి నాటికి 40 మిలియన్ చదరపు అడుగులు దాటవచ్చని అంచనాలున్నాయి. దీనివల్ల సౌకర్యవంతమైన స్థలం డిమాండ్ స్థిరంగా ఉంటుందని మేము ఆశిస్తున్నాము అని అన్నారు ఆయన.

రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో బిజెపి కుట్రలు

కాంగ్రెస్ ప్రభుత్వాలను కూల్చే యత్నాలు

మధ్యప్రదేశ్ ఘటనలపై మండిపడ్డ కాంగ్రెస్

న్యూఢిల్లీ,మార్చి7(ఆర్ఎన్ఎ): రాజ్యసభ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరచాలన్న ఆత్రుత బీజేపీలో ఎక్కువైందని కాంగ్రెస్ పార్టీ వ్యాఖ్యానించింది. అందుకే మధ్యప్రదేశ్ లోని కమల్‌నాథ్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు 14 మంది ఎమ్మెల్యేలను వలలో వేసుకునేందుకు యత్నించిందని ఆరోపించింది. కాంగ్రెస్ సీనియర్ నేత గులాంనబీ ఆజాద్ మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ నేతలు కుట్రతో మా ఎమ్మెల్యేలను హరియాణా రాష్ట్రం మనేసర్‌లోని ఓ హోటల్‌లో నిర్బంధించారు. అయితే, ఆ ఎమ్మెల్యేలందరూ వారంతట వారే వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వానికి తిరిగి మద్దతు పలికారు. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలే లక్ష్యంగా బీజేపీ దాడులు, బెదిరింపులకు పాల్పడుతోందని అన్నారు.

బీజేపీలో చేర్చుకోవడం లేదా అనుకూలంగా మార్చుకోవడం ద్వారా మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు యత్నిస్తోందని ఆరోపించారు. త్వరలో రాజ్యసభ ఎన్నికలున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరచాలన్న తొందర కాషాయ నేతల్లో ఎక్కువైందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీన పరిచేందుకు కుట్ర పన్నుతోందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సూర్జేవాలా మాట్లాడుతూ.. 'రాష్ట్రాన్ని గతంలో 15 ఏళ్లపాటు వ్యవహారాలు నడిపిన మాఫియా ముఠా ఇంకా క్రియాశీలకంగానే ఉంది. ఆ ముఠాయే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దించేందుకు కుట్ర పన్నుతోంది.

ఎమ్మెల్యేలను తరలించేందుకు చార్టర్ విమానాన్ని ఎవరు పంపారు? స్టార్ హోటళ్లలో బసకు డబ్బు ఎవరు చెల్లించారు? అని ఆయన ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సహా బీజేపీకి చెందిన ఐదుగురు నేతలు తమ ఎమ్మెల్యేలతో బేరసారాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ తీవ్ర ఆరోపణలు చేశారు. వీరి కుతంత్రాలు సఫలం కావు. మా ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు అని ట్విటర్‌లో పేర్కొన్నారు. కాగా, బీజేపీకి తాము అమ్ముడుపోయామని, తమను నిర్బంధించారంటూ వచ్చిన వార్తలు అబద్ధమని మధ్యప్రదేశ్‌కు చెందిన బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ), సమాజ్ వాదీ పార్టీ(ఎస్పీ) ఎమ్మెల్యేలు ఎమ్మెల్యేలు రామ్ బాయి, సంజీవ్ సింగ్ కుష్వాహా, రాజేశ్ శుక్లా భోపాల్‌లో అన్నారు.

ఉపాధిహామీ కింద పారిశుధ్య పనులు

-మంత్రి ఎర్రబెల్లికి సర్పంచ్‌ల ఫోరమ్ వినతి

హైదరాబాద్,మార్చి7(ఆర్ఎన్ఎ): ఉపాధి హామీ పథకం కింద గ్రామాల పారిశుద్ద్యానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని సర్పంచ్, ఉపసర్పంచ్ ఫోరం ప్రతినిధులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచించారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిందిగా ఫోరం ప్రతినిధులు శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఎర్రబెల్లి మాట్లాడుతూ.. సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్ళి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులుగా మీ బాధ్యతలను విస్మరించకుండా నిర్వర్తించాలని సూచించారు. ప్రజలకు బాగా సేవ చేసి మీతో పాటు ప్రభుత్వానికి కూడా మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం పంచాయతీలకు నిధుల సమస్య తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా ప్రతి నెలా రూ.339 కోట్లను విడుదల చేస్తోందన్నారు. ఈ నిధులతో పాటు పంచాయతీలు కూడా పెద్దఎత్తున సొంత నిధుల సమీకరించుకోవాలని సూచించారు. ఈ నిధులతో ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలన్నారు. అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఫోరం రూపొందించిన నూతన క్యాలెండర్‌ను ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి ఆవిష్కరించారు.

కాశ్మీర్‌లో ఖేల్ ఇండియా పోటీలు: కిరణ్ రిజిజు

న్యూఢిల్లీ,మార్చి7(ఆర్ఎన్ఎ): గతేడాది ఆగస్టు నుంచి భద్రతా దళాల రక్షణలో ఉన్న జమ్మూ కశ్మీర్‌లో ఖేలో ఇండియా శీతాకాల క్రీడలు-2020 నిర్వహించనున్నట్లు కేంద్ర యువజన, క్రీడా శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. జమ్మూ కశ్మీర్‌లోని గుల్మార్గ్ ప్రాంతం ఇందుకు వేదిక కానుందని ఆయన పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్ పర్యటనలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విధంగా వ్యాఖ్యానించారు.

ఖేలో ఇండియా శీతాకాల క్రీడలు గుల్మార్గ్‌లో జరగనున్నాయి. ఈ నెల 7వ తేదీ నుంచి 11 వ తేదీ వరకు ఈ క్రీడలు జరుగుతాయి. జమ్మూ కశ్మీర్ పట్ల ప్రభుత్వం సానుకూల వైఖరితోనే ఉంది. ప్రభుత్వం తరపు నుంచి రాష్ట్రానికి అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయి. పర్యాటకం, క్రీడలు లాంటి వాటిని ప్రోత్సహిస్తూ రాష్ట్ర పరిస్థితిని మెరుగు పరుస్తామని కిరణ్ రిజిజు అన్నారు.

కాంగ్రెస్ అసమర్థత వల్లే కెసిఆర్ గెలుపు

టిఆర్ఎస్ నేత గొప్పదనం ఏమీ లేదన్న రాజగోపాల్

హైదరాబాద్,మార్చి7(ఆర్ఎన్ఎ): గత ఎన్నికల్లో కెసిఆర్ గెలుపునకు కాంగ్రెస్ నాయకత్వ వైఫల్యమే కారణమని కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి అన్నారు. తమపార్టీ బలహీనతల కారణంగా టిఆర్ఎస్ గెలిచిందే తప్ప కెసిఆర్ గొప్పతనమేమీ లేదన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ మార్పుపై మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం గతరెండు సార్లు సరైన నాయకత్వాన్ని ఎంపిక చేయడంలో విఫలమైందని, టీఆర్ఎస్‌ను ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈసారి పీసీసీ చీఫ్ పదవి తమకు రాకపోతే బీజేపీలోకి వెళ్లడమా లేక సొంతపార్టీని ఏర్పాటు చేసుకోవడమా అనేది భవిష్యత్తు నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సందర్భంగా శుక్రవారం సమావేశాల్లో పాల్గొన్న ఆయన.. అనంతరం అసెంబ్లీ హాల్‌లో మీడియాతో ముచ్చటించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఈసారి సరైన నాయకత్వాన్ని ఎన్నుకుంటుదనే నమ్మకం ఉందని అభిప్రాయపడ్డారు. కాగా కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి బీజేపీలో చేరుతున్నట్లు ఆయనపై ఇదివరకే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. 'సమయం వచ్చినప్పుడు ప్రజల నుంచే నాయకుడు పుడతాడు. కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించేందుకు నేను రెడీగా ఉన్నా. కాంగ్రెస్ అధిష్ఠానం గత రెండు దఫాలుగా సరైన నాయకుని ఎన్నుకోవడంలో తప్పులు చేసింది. ఏ పార్టీ అనేది కాదు కేసీఆర్‌ని ఓడించామా లేదా అనేది ముఖ్యం. గత లోక్‌సభ ఎన్నికల్లో కవిత నిజామాబాద్‌లో ఓడిపోయి నప్పుడు కేసీఆర్ నైతికంగా ఓడిపోయారు. ముఖ్యమంత్రి కేసీఆర్ డబ్బు రాజకీయాలు చేస్తున్నారు. టీఆర్ఎస్ గొప్పతనం వల్ల గెలువలేదు. కాంగ్రెస్ తప్పుడు నిర్ణయాల వల్లే కేసీఆర్ గెలిచారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రులు కేసీఆర్‌పై అసంతృప్తితో ఉన్నారని అన్నారు.

కన్నతండ్రే కాలయముడయ్యాడు

ముగ్గురు బిడ్డలను నీటిలో ముంచి చంపేశాడు

భార్యపై కక్షతో పిల్లల ఉసురు తీసాడు

నిజామాబాద్,మార్చి7(ఆర్ఎన్ఎ): కన్న కూతుళ్ల పాలిట తండ్రే కాలయముడయ్యాడు. కర్కశంగా ముగ్గురు కూతుళ్లను పొట్టన పెట్టుకున్నాడు. చెరువులో ముంచి హత్య చేశాడు. కామారెడ్డి జిల్లాలో జరిగిన ఈ దారుణం అందరినీ కలచి వేసింది. బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామానికి చెందిన నీలోఫర్, ఫయాజ్ దంపతులకు ఐదుగురు సంతానం. వరుసగా ముగ్గురు ఆడపిల్లలు పుట్టారు. నాల్గవ సంతానంలో ఇద్దరు కవలలు పుట్టారు. వీరిలో ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆడపిల్లను చిన్నప్పుడే దత్తత ఇచ్చారు. మద్యం, పేకాటకు ఫయాజ్ బానిస అయ్యాడు. దీంతో ఆర్థిక సమస్యల వల్ల ఇంట్లో నిత్యం గొడవలు జరుగుతుండేవి. తాడ్కోల్‌కు గురువారం వేరే కేసులో విచారణ కోసం పోలీసుల రాగా ఫయాజ్ భార్య అతని గురించి ఫిర్యాదు చేసింది. తనపై పోలీసులకు ఫిర్యాదు చేసిందన్న విషయాన్ని మనసులో పెట్టుకున్న ఫయాజ్ మరుసటి రోజు ఉదయం కందూరు ఉందని చెప్పి నలుగురు పిల్లలను చెరువు దగ్గరకు తీసుకెళ్లాడు. తండ్రి ప్రవర్తనపై భయపడ్డ కుమారుడు తప్పించుకొని ఇంటికి వచ్చాడు. ముగ్గురు ఆడపిల్లలు కనిపించకపోయేసరికి నీలోఫర్ వారికోసం గాలిస్తుండగా తడిసిన బట్టలతో ఫయాజ్ కనిపించాడు. అనుమానం వచ్చిన నీలోఫర్ చెరువు వద్దకు వెళ్లి చూసింది. అక్కడ పిల్లల చెప్పులు కనిపించాయి.

ఈ విషయాన్ని ఆమె గ్రామస్తులకు చెప్పింది. స్థానికులు చెరువులో వెతకగా అఫియా(10, మహిమ్(9), జోయా(7)ల మృతదేహాలు దొరికాయి. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి కేసు నమోదు చేసుకున్నారు.

ఢిల్లీని ముంచెత్తిన భారీ వర్షం

న్యూఢిల్లీ,మార్చి6(ఆర్ఎన్ఎ): రుములు మెరుపులతో కూడిన భారీ వర్షం ఈ సాయంత్రం ఢిల్లీని ముంచెత్తింది. వర్షానికి రోడ్లు జలమయం కావడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. భారీ వర్షం కారణంగా విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్టు ఎయిరిండియా తెలిపింది. వర్షం తగ్గిన తర్వాత ప్రయాణికులు నిదానంగా విమానాశ్రయానికి చేరుకోవాలని సూచించింది. విమానాశ్రయానికి వెళ్లే మార్గం కూడా ట్రాఫిక్ జామ్‌లతో కిక్కిరిసిపోయిన నేపథ్యంలో ఎయిరిండియా ఈ ప్రకటన చేసింది.

ఘాహన యజమానులు తమ వాహనాలను చెట్లు, హోర్డింగులకు దూరంగా పార్క్ చేయాలని అధికారులు సూచించారు. నోయిడా, ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో రేపు కూడా పిడుగులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది.

ఆహ్వానము

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో

ఎం.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



సుప్రసిద్ధకవి, విమర్శకులు, సాహితీవేత్త విహారి రచించిన

చేవ్రాలు

దీర్ఘ కవిత గ్రంథావిష్కరణ సభ



ముఖ్య అతిథి & ఆవిష్కర్త: డా॥ఎన్. గోపి గారు, పూర్వ ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం, కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత

సభాధ్యక్షులు: శ్రీ సుధామ గారు, సుప్రసిద్ధ కవి, విమర్శకులు, సాహితీవేత్త

విశిష్ట అతిథి: డా॥ మామిడి హరికృష్ణ గారు, సంచాలకులు, తెలంగాణ ప్రభుత్వభాషా సాంస్కృతికశాఖ, సుప్రసిద్ధ జాతీయ కవి, సాహితీవేత్త

తేది: 08.03.2020 ఆదివారం సాయంత్రం 6 గం॥లకు

గౌరవ అతిథి: శ్రీ బైస దేవదాస్ గారు, సంపాదకులు, నేటి నిజం దినపత్రిక

ఆత్మీయ అతిథి: శ్రీమతి ఐనంపూడి శ్రీ లక్ష్మి గారు, సుప్రసిద్ధ కవయిత్రి, రచయిత్రి, సంపాదకులు

వేదిక: రవీంద్ర భారతి సమావేశ మందిరం, హైదరాబాద్

BEFORE THE HON'BLE MACT-CUM-XXVII ADDL CHIEF JUDGE, C.C.C. AT SECUNDERABAD.
M.V.O.P.NO.410 OF 2019

Between:
Mr. Master Begari Nithin .....Petitioner
And
Mr. Gunda Murali Krishna & Another ..... Respondents

Mr. Gunda Murali Krishna
S/o. G. Ravi, Aged about: Major
Occ: Business, R/o. H.No.2-4-123/H/21,
2nd Floor, Padmavathi Colony,
Uppal, Medchal dist. T.S-500039.
..Respondent No.1

Whereas the above named petitioner filed compensation against you and GoDigit General India Insurance Co.Ltd for a sum of Rs.3,00,000/- for the accident caused by your vehicle bearing No.TS 08 EX 6103 on 04.04.2019 at P.S. Amberpet limits. the above case is posted to for your appearance on 13.03.2020 at about 10.30 A.M. Your are hereby summon to appear either in person or through pleader with your defence if any on the above said date before the Hon'ble Court, filing which the case will be heard and determined exparte.

(BY ORDER OF THE HON'BLE COURT)
Mr. A. POORNA CHANDRA RAO
Advocate.
Vijayapuri Colony,
Uppal, Hyderabad.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.